సౌత్ ఇండియన్ రైల్వే

కుంభకోణములో మహా మాఘం ఉత్సవము

కుంభకోణములో 1945 ఫిబ్రవరిలో జరుగనున్న మహా మాఘం ఉత్సవమునకు ప్రత్యేకపు ఏర్పాట్లేవియు చేయజాలరనియు, ప్రత్యేకముగ రైళ్లేవియు నడుపజాలరనియు సౌత్ ఇండియన్ రైల్వే పరిపాలకులు తెల్ప మిక్కిలి చింతించుచున్నారు. రైలుబండ్లలో జనము పెరిగిపోకుండుటకు గాను ప్రతి స్టేషనులోను బుక్కింగు చాల తగ్గింపబడును. కాబట్టి ఈ ఉత్సవము కొరకై కుంభకోణము పోదలచిన ప్రజలను రైలుబండ్లలో ప్రయాణముచేయవద్దని హెచ్చరింపుచున్నారు. యుద్ధ పరిస్థితులవలన ఈ రైల్వే వారిట్లు నిర్ణయింపవలసి వచ్చినది. ఇది ఎంతయు చింతింపవలసిన దైయైనను, తప్పనిసరియై యున్నది.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316243 Founder ; K NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 28-1-1945 No, 247

కావలెను

హిందూస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్. బెజవాడలో బ్రాంచి కొద్దిరోజులలోనే తెరువబడనున్నది. ఇందులో ఆర్గనైజరు, కాషియరు, అసిస్టెంట్లు డబ్బు గములకు దరఖాస్తులు పంపగోరెదము. అంధ్రులయిన మంచిది. దరఖాస్తులు తి 4-2-45 రోపున ఈ క్రింది అడ్రసుకు పంపవలెను :

హిందూస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్

107, అర్మీనియన్ వీధి, మద్రాసు.

దేశమంతటా భారత స్వాతంత్ర్య దినోత్సవ సంరంభం

భారతస్వాతంత్ర్యం బ్రిటన్‌కే మంచిది

చర్చిల్ హయాంలోనే సామ్రాజ్యవిచ్ఛిత్తు

లండన్‌సభలో ప్రముఖుల ప్రసంగాలు

లండన్, జనవరి 27: "చర్చిల్ ప్రధాని ప్రస్తుతవిధానం ఇట్లాగే కొనసాగేటట్లయితే బ్రిటిష్ సామ్రాజ్యం విచ్ఛిత్తు ఆసన్నమవడం రూఢి." అని కార్మికసభ్యుడు రైస్ డేవిస్ నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన భారత స్వాతంత్ర్య సభలో ప్రసంగిస్తూ అన్నాడు.

"ఒకసారి కామన్స్‌లో మాట్లాడుతూ బ్రిటిషు సామ్రాజ్యం విచ్ఛిన్నం అవుతూంటే చూస్తూ ఊరకుండడానికి నేను చక్రవర్తికి ప్రధానికాలేదు." అని చర్చిల్ అన్నాడు. కాని మనం ఇట్లాగే చాలా కాలం చర్చిల్‌ను అనుసరిస్తే బ్రిటిషు సామ్రాజ్యం విచ్ఛిన్నమై తీరుతుంది." అని అతడన్నాడు

బ్రిటిషు ప్రజానీకానికి భారతదేశం విషయమై అభం శుభం తెలియదనీ, ఇంగ్లండులో జరిగేదానివల్ల భారతీయులకు ముక్తికలగదనీ, భారతదేశంలోనే వారు ప్రయత్నించాలి తన అభిప్రాయం అనీ కూడా డేవిస్ అన్నాడు.

భారతదేశంసందర్భంలో అమెరికనులు చూపుతున్న ఉత్సాహం విషయమై మాట్లాడుతూ, అట్లాంటిక్ చార్టర్ భారతదేశానికి వర్తించదని చర్చిల్ అనడంవల్ల కలిగిన దుష్ఫలితాలు ఇన్నీ అన్నీ కావని అన్నాడు.

సర్వపక్ష ప్రతినిధివర్గం ఉపయోగమే

అంతర్జాతీయ విషయాలపై వ్రాయడంలో ప్రసిద్ధులయిన ప్రొఫెసర్ జార్జి కాట్లిన్ మాట్లాడుతూ "భారత ప్రతిష్టంభనా పరిష్కారానికి మార్గాలు వెతకడానికి బ్రిటను నుంచి సర్వపక్షప్రతినిధివర్గం పోవడం చాలా ఉపయోగకరమనీ, భారతసమస్య, 20 ఏళ్లవాడు, ఈజిప్టుసమస్య పరిష్కారం ఐనట్లే పరిష్కారమవుతుందని తన అభిప్రాయమనీ అన్నాడు.

విలియంకోవ్ మాట్లాడుతూ ముందు కాంగ్రెస్‌వారిని విడిచిపెడితేనే ఈ ప్రతినిధివర్గం వెళ్లిన ప్రయోజనం కలుగుతుందనీ, భారతదేశం బ్రిటిష్, అమెరికా దేశాలు రెండింటి సామ్రాజ్యతత్వం నించీ స్వేచ్ఛనందాలనీ, భారత స్వాతంత్ర్యానికి సంబంధించినంతవరకూ క్రిప్స్ ప్రతిపాదనలు ఒక ఫార్సు అనీ అన్నాడు.

గ్రంథకర్త్రి వీరా బ్రిటన్ అనే మాట్లాడుతూ, భారతదేశం స్వాతంత్ర్యం కావడం బ్రిటన్‌కే మంచిదన్నది. ఈ కాలపు చరిత్ర రచన జరిగేటప్పుడు గాంధీ తత్వమూ, దానివల్ల లోకానికి కలిగిన మేలూ సువర్ణాక్షరాలతో లిఖితమౌతాయని అన్నది

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, ప్రతిష్టంభనా పరిష్కారానికి వెంటనే చర్యల తీసుకోవాలనీ ఉపన్యాసకులందరూ ఉద్ఘాటించారు.

మొటువాడు ఏమనుకుంటారో అనేభయం గల జనరలు స్మట్సుగారు దక్షిణాఫ్రికా ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం ఇండియా హైకమీషనరు ఒకడు ఇక్కడ ఉండవలెనా అక్కరలేదా అనే సమస్య సమస్యగానే ఉంటూ ఉంటుంది.

ద. ఆఫ్రికాలోనికి భారతీయుల ప్రవేశము

కేప్‌టౌను, జనవరి 26: స్థిరనివాస మేర్పరుచుకొనుటకుగాను 1943 సం॥లో 66 మంది, 1944 సం॥లో 98 మంది భారతీయులు ద. ఆఫ్రికా యూనియనులోనికి ప్రవేశించిరి. 1927 సం॥పు రౌండుటేబిలు కాన్ఫరెన్సు ఒడంబడిక ననుసరించి యూనియనులోనికి ప్రవేశింప భారతీయులకు అనుమతి యొసంగబడినది. అని ఎసెంబ్లీలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమునందు దేశాంగమంత్రియు సెనెటర్ క్లాస్కెన్ గారు చెప్పిరి.

(యునైటెడ్.)

ఆంధ్రదేశంలో అధికోత్సాహం

గుంటూరు కలెక్టరు విపరీత ఉత్తరువులు

ఉన్నవ దంపతులు, దేశభక్త ప్రభృతుల నిరసనము

గుంటూరు, జనవరి 26: శ్రీయుతులు కొండ వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు, లక్ష్మీబాయమ్మ, నేతి చలపతిరావుగార్లు ఈ ఉదయం జిలా మేజస్ట్రేటుకు ఒక ఉత్తరం వ్రాశారు.

మామూలుప్రకారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో తాము కొండవీటి కట్టపయ్యగారి భవనంపై పతాకాన్ని ప్రతిష్ఠించినట్లూ, నూలును వడికినట్లూ వారు ఆ ఉత్తరంలో తెలియచేశారు.

ప్రత్యేక స్థలాలలోకూడా ఈ ఉత్సవాలు జరగరాదని నిషేధించడం అన్యాయమూ, అన్యాయమూ మాత్రమే కాక భారతదేశానికి త్వరలో స్వాతంత్ర్యమిస్తామనే బ్రిటిషువారి ప్రకటనలోని ఉద్దేశానికి విరుద్ధమూకూడానని వారు ఆ ఉత్తరంలో తెలియచేశారు.

శాంతంగా ఎవరిళ్ళలోనో నిర్మాణ కార్యక్రమం నిర్వహించుకొనే వ్యక్తి స్వాతంత్ర్యానికి ఈ ఉత్తరువు భంగం కలిగిస్తోందనీ, ఆత్మగౌరవంగల ఏవ్యక్తీ దీనికి లొంగిఉండజాలడనీ కూడా వారు తెలియచేశారు.

పొద్దున పతాకవందనంలో మెకటప్పయ్య పంతులుగారి కుటుంబస్థులు కూడా పాల్గొన్నారు. సాయంత్రం కాంగ్రెస్‌వారులు ఎవరిళ్ళలో వారు స్వాతంత్ర్య ప్రమాణం తీసుకొన్నారు.

విశాఖపట్నంలో

స్వాతంత్ర్యదిన సందర్భంలో బహిరంగసభలూ, సరూపేలాలూ జరుపరాదనీ, అట్టి వాటిల్లో పాల్గొనరాదనీ ఈ జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు చేశాడు పట్టాభి కాంగ్రెస్ సమితి కార్యదర్శులకూ, కమ్యూనిస్టుపార్టీవారికీ, కార్మిక సంఘంవారికీ నోటీసులు అందజేశారు ఉత్తరువులను ఉల్లంఘించరాదు. కనక బహిరంగ ఉత్సవం జరిపే యత్నాన్ని విరమించారు.

బెజవాడలో

పట్టాభి కాంగ్రెస్ సమితివారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన 800 మంది బీదలకు ఖద్దరు బట్టను దానం చేశారు.

తూర్పుగోదావరిజిల్లాలో నిషేధం

తూర్పుగోదావరిజిల్లా మేజస్ట్రేటుగారు ఇండియా రక్షణ రూలు 56 క్రింద తూర్పుగోదావరి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవమును నిషేధించిరి.

నిడదవోలులో నిషేధం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో సభలు, ఊరేగింపులు మొదలైనవి జరుపరాదని స్థానిక పోలీసువారు గ్రామమంతటా టాం, టాం వేయించిరి. జిల్లామేజస్ట్రేటుగారు పోలీసువారికి పై విధంగా ఉత్తరువుల పంపినట్లు తెలియుచున్నది.

నెల్లూరు కాలేజిలో

వెంకటగిరి రాజాగారి కాలేజిలో ఉదయం 11 గం॥లకు సభజరగింది. ప్రిన్సిపాలు సచ్చిదానంద పిళ్ళెగారు, ఇద్దరు లెక్చరర్లు కొందరు విద్యార్థులు మాట్లాడారు. 12 గం॥ నుండి క్లాసులు యథాప్రకారంగా జరిగాయి.

ఈ సందర్భంలో విద్యార్థిసంఘంవారు 500 జాతీయపతాకలకు విద్యార్థులలో అమ్మి గాంధీగారి హరిజననిధికి ధనము వసూలు చేసినారు.

అరెస్టయినవారి విడుదల

ఉదయం అరెస్టుకాబడిన శ్రీయుతులు చుండి జగన్నాథంగారు, కె. యల్. నిర్వాణం, ఆనం సంజీవరెడ్డి, ఏ. సుందర రాజన్, పొట్టి శ్రీరాములు, ఏనుగ శ్రీనివాసులుగార్లను మధ్యాహ్నము విడుదల చేశారు

భీమవరంలో

మహాత్ముని ఆదేశానుసారము స్వాతంత్ర్యోత్సవము జరపుటలో బహిరంగ సభలు వగైరాలు నిషేధ మగుటచే కాంగ్రెసు ప్రముఖులందరు తమ తమ గృహాలలో పతాకమువా ఉత్తరువులనుల్లంఘించకుండా శాంతిగా స్వాతంత్ర్యోత్సవములజరిపారు. తాలూకాగ్రామాలకూడా యిట్లే పలుచోట్ల ఎవరికి వారు తమ తమ యిండ్లలో జయప్రదముగా జరుపుకున్నట్లు తెలుస్తున్నది.

సూర్యనారాయణరాజు అరస్టు

నిన్నటిరాత్రి యండగండి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీవారు సభ జరిపారు. సభానంతరము దాట్ల సూర్యనారాయణరాజుగారి అరెస్టుచేసి ఛీమవరం తెచ్చిరి.

పత్తికొండలో నిషేధం

స్థానిక సబ్ మేజస్ట్రేటుగారు యీ తాలూకాలో సంఘం 18 మంది కాంగ్రెసు వర్కర్లకు నిషేధపుటుత్తర్వులు జారీ చేస్తూ యేర్పాటి బహిరంగ సమావేశములు గాని పతాకోత్సవములు కాని స్వాతంత్ర్య ప్రతిజ్ఞలు కాని గాంధీగారి పటము పూలదండలు గాని జరుపరాదనియు తుదకు ఇండ్లలో సహితము సమావేశములు జరుపరాదని దండోరా మూలకముగా తెలిపిరి.

చిత్తూరులో

స్థానిక కాంగ్రెస్‌వారు ఉదయం ఒకరొకరే కాంగ్రెస్ భవనానికివెళ్ళి మహాత్ముని చామరచిత్రమందు నిలబడి స్వాతంత్ర్య ప్రమాణం తీసుకొన్నారు. కాంగ్రెస్ భవనం కన్నులపండువగా అలంకృతమైంది.

హిందూపురంలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో సేవామందిరములోని వర్కర్లు మున్నగు వారు పతాకోత్సవమును గావించి, స్వాతంత్ర్య ప్రమాణము చేసిరి.

ముదునూరులో

గ్రామ యువజన కాంగ్రెసువారి ఆధ్వర్యాన ప్రతి యింటి ముందు స్వతంత్ర భారతజెండా, గాంధీకిజై వగైరా నినాదాలను ముగ్గులతో వేశారు. జండా, బాట్టము కూడా చిత్రించారు. ఉదయం గాంధీగారి ఆదేశానుసారం ఆడంబర రహితంగా, జండా వందనోత్సవం జపి, తదుపరి ప్రమాణపత్రమును శ్రీ కాళేశ్వరరావుగారు చదువుతుండగా అందరూ వుచ్చరించుచూ వరుసగా మూడుసార్లు జపించారు.

సాయంత్రం నాస్తిక కేంద్రంలో నిర్మాణ కార్యక్రమమును గురించి విపులముగా చర్చించుకొని షుమారు రెండు గంటలకు సూత్రయజ్ఞము జరిపిరి ఈ సూత్రయజ్ఞములో చాలమంది స్త్రీలు కూడ పాల్గొనిరి.

తెనాలిలో

ఖద్దరు దుకాణాలు తదితర దుకాణాలు పుస్తకాల పాపులు చాలాభాగము మూసేశారు. తెల్లవారుజామున ఖద్దరు దుకాణాల మీద కమ్యూనిస్టు ఆఫీసులమీద తదితర గృహములమీద రైతుసంఘ కార్యాలయాలమీద ఎత్తబడిన జాతీయ జండాలను పోలీసువారు తీసుకెళ్లారు. కాంగ్రెసువారు కమ్యూనిస్టులు రైతుసంఘం వారందరు ప్రత్యేక ప్రత్యేకముగా జాతీయ జండాలను వారివారి గృహాలలో ఎత్తి కాంగ్రెసు ప్రతిజ్ఞను తీసుకున్నారు.

నిషేధాజ్ఞ

గుంటూరు జిల్లాకలెక్టరుగారి వుత్తర్వుల ప్రకారం తెనాలి తాలూకా పట్టాగ్రామాలలో బహిరంగంగా గాని, ప్రత్యేకంగా గాని కాంగ్రెసుజండా లెత్తరాదనీ సభలు పూలేగింపులు చేయరాదని టమటమా వేయించారు. పోలీసువారు గస్తీ తిరిగారు.

పొన్నూరులో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున పొన్నూరులో జాతీయపతాకము చేబూని జాతీయగీతము పాడుచూ తిరుగుచున్న శ్రీ పాతూరి సుబ్బయ్యశాస్త్రిగారిని పోలీసువారు అరస్టుచేసి సబ్ జైలులో నుంచిరి.

నిడుబ్రోలులో

స్వాతంత్ర్య దిన సందర్భమున హరిజన పాలెంలో నిర్మాణ కార్యక్రమ పద్ధతులతో నూలు వడుకుట పనులు శ్రీ ఆచార్యరంగాగారు మరికొందరు జరిపిరి. హరిజనులకు ఫలహారములు పంచిపెట్టారు. రిజర్వు బందోబస్తు రప్పించబడెను

వివిధరాష్ట్రాలలో విజయోత్సవాలు

దేశస్వాతంత్ర్య సాధనకు ప్రజలందరూ తమ జీవితాలను అంకితం చేయాలంటూ డాక్టరు కట్జూ ఒక సందేశం ఇచ్చాడు.

లక్నోలో

ఖాదీ ప్రచారం, పతాకాల అమ్మకం జరిగింది చాలా భవనాలపై త్రివర్ణపతాకం యెగురవేశారు. కాంగ్రెసువారు స్వాతంత్ర్య ప్రమాణంపై ప్రజల సంతకాలు చేయించుకొన్నారు. విద్యార్థులు పాఠశాలలకు పోవడం మానివేశారు.

పండరీపురంలో

స్థానిక రామ్సేవాదళం వారి స్వంత ఆవరణలో పతాకవందనం, ప్రమాణస్వీకారం జరిగాయి. సమష్టిగా నూలు తీయడం, కాంగ్రెస్‌లో సభ్యత్వం చేర్చడం జరిగాయి.

లాహోర్‌లో

కాంగ్రెస్ వారు ఇళ్లపైనా, దుకాణాలపైనా త్రివర్ణ పతాకాలు యెగురవేశారు. స్థానిక కళాశాలలకూ, పాఠశాలలకూ కొన్నిటికి సెలవిచ్చారు.

షోలాపూరులో

స్థానిక కాంగ్రెసు వారులు ఇవ్వాళ హరిజనులతో సహపంక్తిభోజనం చేశారు. తర్వాత 12 గంటలనేపు సమష్టి సూత్రయజ్ఞం జరిగింది. సాయంత్రం ప్రమాణం తీసుకొన్నారు.

కొల్హాపురంలో

స్థానిక విద్యార్థులూ, ప్రజాపరిషత్తువారూ స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు.

ఏ సామ్రాజ్యతత్వాన్నయినా ప్రతిఘటించి తీరాలి

'స్వాతంత్ర్య' భాష మాట్లాడేది భారతీయులే

అమెరికాలో భారతస్వాతంత్ర్యదినోత్సవం

న్యూయార్క్, జనవరి 27: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని అమెరికాలోని ఇండియాలీగు వారు విజయలక్ష్మీ పండిట్ గౌరవార్థం విందు చేశారు. విందు అనంతరం ఆమె ఇట్లా ఉపన్యసించింది:

"భారత స్వాతంత్ర్య పోరాటం చరిత్రలో ఒక ప్రయోగం. ఎంచేతంటే, ప్రపంచంలో ఎక్కడా అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించడానికి ఎవ్వరూ పూనుకోలేదు. అటువంటి తాపాను మరే దేశానికీ లేకపోయినా. స్వేచ్ఛ అనేది అభాజ్యమనీ, మానవనీకంలో విభేదాలు వుండకి అది లేదంటే దాని కర్థంలేదనీ మేము మొదటినుంచీ అంటూనే ఉన్నాము. ప్రపంచ ప్రజలలో సద్భావం, సఖ్యం అవ్యవసరం అనీ, అందరూ సమానహోదాలో స్వేచ్ఛగా ఉంటే ప్రతివ్యక్తి జీవనస్థితి బాగుపడుతుందనీ మేము గ్రహించాం. శాంతి న్యాయాలమీద ఆధారపడే యీ తన ప్రపంచవ్యవస్థానిర్మాణానికీ, దేశాలు దేశాలను దోచుకొనే అవకాశం కల్పించే విధానానికి విరమణపుకర్రు పెట్టడానికీ మేము తోడ్పడతాము.

అమెరికా భారతదేశాల పోలికలు

అమెరికాకూ భారతదేశానికీ చాలా పోలికలున్నాయి. మీరు బ్రిటిషువారి నుండి స్వేచ్ఛపొందారు. మేము వారి నుంచే అట్టి స్వేచ్ఛనే పొందేందుకు ప్రయత్నిస్తున్నాం. మీరు మీ ప్రజలకు చక్కస్వాతంత్ర్యాలను ఏర్పరచుకొన్నారు. మేము వాటిని మా దేశంలో ఏర్పరచుకొనే దుకు యత్నిస్తున్నాము. యుద్ధానంతర ప్రపంచంలో శాంతి అభ్యుదయం సాధ్యమయేలా చేయవలసిన బాధ్యత మీ మీద వుంది. తన్నిర్మాణానికి తోడ్పడాలని మా అభిలాష. ప్రపంచం ప్రస్తుతం చాలా విషమ పరిస్థితిలో ఉన్నది. ఈనాడు చేసుకొనే నిశ్చయాలు ప్రపంచమంతటా కోట్లకొద్దీ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. పరిణామపు నిశ్చయాలు చెయ్యాలన్న బాధ్యతను చాలా మంది గుర్తించకపోవడం శోచనీయం.

మిత్రమండలివారు నూతన ప్రపంచ నిర్మాణానికి పథకాలు వేస్తున్నారు. అది నిజంగా నూతనంగా ఉంటుందా? లేక పాత అభిప్రాయాలే కొత్త పేరుతో ప్రత్యక్షమౌతాయా మేము కోరేదేమిటంటే దూరదృష్టి, ధైర్యం. బాధ్యత మన అందరిపైనా ఉన్నది. కొత్త ప్రపంచంలో స్వతంత్ర భారతం మంచికి ఎప్పుడూ కూడా అద్భుతశక్తిగా ఉంటుంది. దానిద్వారా పశ్చిమలోనూ, ఆసియాలోనూ గల అసంతృప్తి సమస్య పరిష్కారం కాగలదు.

భారతదేశం అద్భుతమైన మార్పులు పొందుతుంది

తర్వాత పెరల్‌బక్ మాట్లాడుతూ "వచ్చే 20 సంవత్సరాలలో భారతదేశం ప్రపంచంలో ఏ దేశమూ పొందనంత అభివృద్ధిని పొందుతుంది. ఈ యుద్ధంలో నుంచి ఒక కొత్త భారతదేశం బయటపడుతుందని నా విశ్వాసం. భారతీయులకు పోయేదేమీలేదు. ఏముంటే వాళ్లకసలు ఏమీ లేనేలేదుగా!" అని అన్నది.

పిమ్మట జె. జె. సింగుగారు మాట్లాడుతూ, ఆ దేశంనుంచి ఈ దేశానికి చాలా మూరం కడా అన్న బౌద్ధాసీన్యానికి తావు లేదనీ అర్జెంటినాలో జరుగుతున్న ఘటనాలకీ, భారతదేశంలోని నిరంకుశ ప్రభుత్వానికీ చాలా సంబంధం ఉంటుందనీ అన్నాడు మనం పోరాడి, సామ్రాజ్యతత్వాన్ని నాశనం చేయాలన్నాడు.

కాంగ్వాలో జపాన్ సేనలఎదురుదాడి

గాంగా లోయలో మిత్ర విజయం

కాండీ, జనవరి 26: రామీ దీవిలో క్యాన్‌కాలాను పదిహేనవ భారతీయ దళం ఆక్రమించి మాయిన్ దాపును చేరుకున్నదని ఆగ్నేయ ఆసియాసైనిక కార్యాలయప్రకటన తెలుపుతూవుంది.

కాంగ్వాలో శత్రువు ప్రచండంగా పిరంగి కాల్పులను కొనసాగిస్తూనేవున్నాడనీ, ఖదాతిదళాలు కొన్ని దాడులను గావించినవనీ ఈ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

గాంగాలోయలో టిలిన్ ప్రాంతంలో పురోగమనం, మొదటికు దక్షిణంగా వున్న గ్రామాల్లో శత్రుప్రతిఘటన, ఇవ్వవాడేనద తూర్పు వొడ్డున వున్న ట్విన్‌గోలో 26 వ బ్రిటిషు దళం ఆక్రమించడం, మాబీన్‌కు దక్షిణంగా ప్రీడుమైళ్లలో వున్న లాహోలో కూడా ఈ సైనిక దళబలం కావడం మొదలగు విశేషాలు ఈప్రకటనలో ఉన్నాయి.

ఇర్వ్వాడ్డేవంతెన ముఖంవద్దజపాన్ యెదురుదాడి ప్రారంభం కాకపోయినా తాబెక్కి ప్రాంతంలో శత్రు అశ్వదళ సంచలనం అధికంగానే వుందని ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి టన్‌బచ్చో వ్రాస్తున్నాడు.

ఆంధ్రవిద్యార్థి కాంగ్రెస్ మహాసభలు

శ్రీ కాళేశ్వరరావుగారి ప్రకటన

బెజవాడ, జనవరి 26: మాజీ ప్రధాన పార్లమెంటరీ సెక్రటరీయగు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు అత్యంత జయప్రదముగా సమాప్తమైనవి. విద్యార్థి కాంగ్రెసు ఉద్యమము ప్రారంభమై ఒక్క సంవత్సరము మాత్రమేయైనను, సభవారు ఆంధ్ర విద్యార్థులలో మంచి పలుకుబడి సంపాదించిరి. ప్రస్తుతము కాంగ్రెసు సభ్యుల సంఖ్య 16 వేలుగా నుండుట అత్యంత సంతోషకరమగు విషయము. ఆంధ్రదేశమునందలి ప్రతి జిల్లా నుండియు 500 మంది విద్యార్థులు సభకువచ్చిరి. సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనకై మహాత్ముడు గావించుచున్న సర్వ ప్రయత్నములకు హృదయపూర్వకముగా తోడ్పడుటకును మహాత్ముని నిర్మాణ కార్యక్రమముద్వారా భారతదేశ గ్రామసాగికతను నూతన పద్ధతులపై పునర్నిర్మించుటకును విద్యార్థి కాంగ్రెసువారు కంకణము కట్టుకొనియున్నారు.

ఆ ప్రె.

మధుమేహము, అతిమూత్రము

మూత్రపుచురుకు, మంట, పుక్కనష్టము, పొడిదగ్గు, రక్తహీనత, నోటిపూత, అస్వస్థతము మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు

మాశతపుత కృష్ణాభ్రక భస్మం

శ్రేష్ఠమని పొనియాడబడుచున్నది. అనుపానము పథ్యము మందులో తెలుపబడును. 20 దినములకు 1 తు॥ బి. 4/-, పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం. మూడ్రోజులకొకసారు వస్త్రఔషధములు లభించును.

హెడ్ ఆఫీసు: — చరకాశ్రమం, 92 పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు అండ్ ఏజంటు.-(1) తెనాలి: చేపూ, రాజమండ్రి (2) మెయిన్‌రోడ్: నరసాపురం. (3) సంబంధపేట (4) కొత్తపేటజాన్, నెల్లూరు (5) 2922 నారాయణదాస్, సికింద్రాబాదు.

గంటలపంచాంగం

తారణ సం॥ మాఘ శు॥ పూర్ణిమ
1945 సం॥ జనవరి 28 ఆదివారం
ఆ॥ పూ ప 12-27 పువ్వ. ప 8-47వర్జ్యం
తె 5-22 మొ 7-4 కు.
బ॥ ప్రథమ జనవరి 29 సోమవారం
పో॥ ప్ర ప 1-17 ఆశ్రే సా 5-18 వర్జ్యం
తె 6-9 మొదలు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ శు॥ పూర్ణిమ
ఆదివారము

విపరీత మనఃప్రవృత్తి

భారతదేశమంతటా 26 తేది స్వాతంత్ర్య దినోత్సవం విజయవంతంగా జరిగింది. పూర్ణస్వరాజ్యం సాధించే వరకు నిదురపోమనీ, ఎంతటి త్యాగానికైనా వెనుదీయమనీ యావద్భారత ప్రజలు తమ మనోనిశ్చయాన్ని మరొకతూరి త్రికరణ శుద్ధితో ప్రకటించారు. గాంధిమహాత్ముని ఆదేశానుసారం ప్రజలు యావన్మందీ శాంతియుతంగా స్వాతంత్ర్య ప్రమాణాన్ని స్వీకరించారు. జాతీయపతాకవందనం చేశారు. నిర్మాణ కార్యక్రమ నిర్వహణకు పూనుకొన్నారు. ప్రజలీ సందర్భంలో చూపిన కట్టుబాటు, క్రమశిక్షణలు సంస్తవనీయాలు. ప్రజలింతటి నిగ్రహంతో ప్రవర్తించినా కొన్ని కొన్నిచోట్ల అధికారులు మాత్రం అనవసరమైన ఆందోళనపాలై, మితిమీరి ప్రవర్తించటానికి కారణ మూహించలేకున్నాము.

స్వాతంత్ర్యదినోత్సవాలను నిషేధించడంలో ప్రభుత్వంవారు ఉచితానుచిత పరిజ్ఞానాన్ని ప్రదర్శించలేదు. సరిగదా, కనీస మొక పద్ధతినైనా పాటించినట్టులేదు. ఒక్కొక్క రాష్ట్రానికి కొక్కొక తీరు. ఒక్కొక జిల్లా కొక్కొక పద్ధతి. బొంబాయిలో సభలపై నిషేధం లేదు. మద్రాసులో నగరసంకీర్తనలు, బహిరంగ సభలు నిషేధించబడినవే గాని ఎవరియిండ్లలో వారు స్వాతంత్ర్య ప్రమాణం పుచ్చుకోటం గాని, పతాకవందనం జరపటం గాని, తదితర నిర్మాణకార్యకలాపమేదీ ఆక్షేపణీయం కాదు. మండలాధికారులు ఎవరిచిత్తంవచ్చినట్టువారు ఉత్తరువులనుఅమలుజరిపారు. కాని ఈ సందర్భంలో గుంటూరులో అమలు జరిపిన ఉత్తరువు మాత్రం స్థానికాధికారుల విపరీత మనః ప్రవృత్తికి ప్రబల నిదర్శనంగా కన్పిస్తున్నది. దేశరక్షణ నిబంధనల క్రింద స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన సభలు గాని, సమావేశాలుగాని, ఉత్సవాలుగాని, ఊరేగింపులు గాని, పతాక వందనాలు గాని, ప్రమాణ స్వీకారంగాని, నిర్మాణ కార్యక్రమంలో జమ కట్టదగిన మరే యితర కార్యకలాపంగాని, బహిరంగంగానే కాదు, ప్రైవేటు స్థలాలలో సైతం జరపరాదని గుంటూరు జిల్లా మేజస్ట్రేటుగారు జారీచేసిన ఉత్తరువు పూర్వం హిరణ్యాక్షువధాన్ని స్మృతికి తెస్తున్నది. ఆధారమున్నా, లేకున్నా బహిరంగసభలవల్ల ఒకవేళ ప్రజాశాంతికి భంగం కలుగుతుందన్న సాకలున్నా ప్రమాదమన్న. ప్రైవేటుగా ప్రమాణ స్వీకారాన్ని గాని, పతాక వందనాన్ని గాని తుదకు నిర్మాణ కార్యక్రమాన్ని నిషేధించడంలో అధికారులు తమ చర్య నే విధంగా సమర్థించగలరో వూహించటానికూడా అసాధ్యం. కాంగ్రెసువారే గాదు, ఆత్మగౌరవం గల పౌరు లెవ్వరూ ఇట్టి అధికార దుర్వినియోగాన్ని హర్షించరు. ఢిల్లీ, కలకత్తా, నెల్లూరు, భీమవరం మొదలైన తావులలో జరిగిన అరెస్టులకు గానీ, శాంతి సంఘాత గాంధిమహాత్ముని కునికిపట్టయిన సేవాగ్రాంలో పోలీసు బందోబస్తు ఏర్పాటులకు గాని అవసరం ఎంతమాత్రం కనిపించదు. శాంతియుతమైన స్వాతంత్ర్యదినోత్సవంపట్ల ప్రభుత్వంవారింతటి ఆందోళనను చూపటంకంటే అవివేకం వుండదు. అధికారు లేవిధంగా ప్రవర్తించినా అకుంఠిత దేశభక్తినీ, ఆదర్శనీయమగు ఆత్మనిగ్రహాన్నీ కనుపరచినందుకు దేశప్రజలను మరొకమారు అభినందిస్తున్నాము.

డా॥ సీతాపతి షష్టిపూర్తి

ఆంధ్రవిజ్ఞానసమితి సమ్మానం

చెన్నపురి, జనవరి 26: డా॥ గిడుగు వెంకట సీతాపతిగారి షష్ట్యబ్దిపూర్తి అభినందనసభ శాయపేట ఆంధ్రవిజ్ఞానసమితి భవనంలో జరిగింది. దంపతిపూజ చేశారు. వ్యవసాయశాఖా డైరెక్టరు డా॥ భాగవతుల విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి ప్రార్థన చేసింది.

స్వస్తివచనంతో వేదపఠనంతో సభారంభమైంది. శ్రీ కొత్తపల్లి శ్రీరామమూర్తిగారు స్వాగతవచనాలు పలికారు. శ్రీ నిడదవోలు వెంకట్రావుగారు స్వాగతపద్యాలను చదివారు. శ్రీ సీతాపతిగారికి సమితి తరఫున దుశ్శాలువను, వారి దంపతుల కిరువురకూ శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు కట్నం చదివించారు. శ్రీ రాజా మురళీకృష్ణరావు, శ్రీపురం ప్రకాశరావుగారలు కట్నాలు చదివించారు.

అనంతరం సభాపతి డా॥ విశ్వనాథంగారు జాతికి, భాషకు అలంకారమైన ఒక మహాపురుషుని నేడు సమితివారు ఆదరించి గౌరవించటం జాతినంతా గౌరవించటమేనని, ఈ సభకు తాము అన్నముతో వహించేభాగ్య మిచ్చినందుకు సంతోషం తెలిపారు. శ్రీ వేమూరి విశ్వనాథశర్మగారు డా॥ సీతాపతిగారు 120 ఏండ్లు బ్రతికి భాగవత, భారత, రామాయణాది పురాణాలకు ప్రబంధాలకు భావము, రసము చెడిపోకుండా, ముఖ్యమైన పద్యాలు పోకుండా, రసవత్తరమైన స్పష్ట కావ్యాలు రచించాలనీ, అల్లాంటి గ్రంథాలు వ్రాయటానికి మంచి పాండిత్యము, రసజ్ఞత, అన్నిటికీ మించి లోకజ్ఞానమూ ఉండాలనీ, ఈ పని సీతాపతిగారు చెయ్యాలని చెప్పామనీ అన్నారు.

శ్రీ మాగంటి బాపినీడుగారు సీతాపతిగారి సర్వతోముఖ పాండిత్యాన్ని బహుధా వచించారు. శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు సీతాపతిగారు విమర్శకులు భావుకులేగాక కవులుకూడా నన్నారు.

శ్రీయుతులు బులుసు సాంబమూర్తి, మామిడిపూడి వెంకటరంగయ్య, గూడవల్లి రామబ్రహ్మం, కొండముది గోపాలరాయశర్మ, వేలూరి సదానందంగార్లు డా॥ సీతాపతిగారి బహుముఖ కృషిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

డా॥ సీతాపతిగారు సానుకంపంతో మాట్లాడుతూ ఇన్నిప్రశంసలకు తామర్హులము కామనీ ఉపన్యాసకులందరూ తమయందలి అనురాగంకల్లనే ఇంతదూరం ప్రశంసించారనీ గడచిన ఇరవై సమ్మానం అందటానికి గత 60 ఏండ్లలో తాము పండించింపేమీ లేదని వినమ్రులై పలికారు. తామింతవర కేదైనా చెయ్యగలిగితే అదంతా పూజ్యులగు తమ తండ్రిగారి చలవేనన్నారు.

నిఘంటువు ప్రస్తావనపై శబ్దరత్నాకరంలో 4 వేల తప్పులు తమ తండ్రిగారు చూపిఉన్నారనీ, అంతేకాక వేలకొద్దీ నుడువు ఏమీలేదనీ, ఇతరగ్రంథాలసేకరణ గుర్తులుపెట్టి నోట్సు వ్రాసి ఉన్నారనీ, యుద్ధాటంకంవల్ల ఇంతవరకూ తాము ఊరకుంటిమనీ, అయినా అప్పుడప్పుడు వాటిని తీసి, ఏవిధంగా ప్రచురిస్తే బాగుంటుందని యోచిస్తూనే ఉన్నామనీ చెప్పారు. దాన్ని అనుబంధనిఘంటువుగా శ్రీ పిఠాపురం మహారాజావారు ప్రచురింపనగ్రహం చూపారనీ, వారికు బహు అంటించుకొని కూర్చొని పనిచేసేటంత ఓర్మిలేదు కున్నదనీ జీవితశేషాన్ని తండ్రిగారు వదలివెళ్లినదని పూర్తిచెయ్యటానికి పూనుకుంటామనీ చెప్పారు.

శ్రీ కర్మసోదరుల వీణాగానంతో సభ ముగిసింది.

స్వాతంత్ర్యదినోత్సవాలు

1 వ పేజీ తరువాయి

సూరత్‌లో

మహాత్మాగాంధి ఆదేశానుసారం దాదాపు 400 మంది కాంగ్రెసు వారలూ, విద్యార్థులూ నగరంలోని బేగంపురా ప్రాంతాన్ని శుభ్రపరచడానికి పూనుకొన్నారు. కాంగ్రెసు భవనంపై పతాకం ఎగురవేశారు. విద్యార్థిసంఘంవారు బీదరు వస్త్రాలు పంచిపెట్టారు. కాంగ్రెసు నిధి కోసం పతాకాలు అమ్మారు. హరిజన సేవ కూడా జరిగింది.

కరాచీలో

కరాచీ, జనవరి 26: ఐదుగురు కాంగ్రెస్ వారలు బహిరంగప్రదేశాలలో స్వాతంత్ర్యప్రమాణం తీసుకొంటుండగా వారిని పోలీసులు అరెస్టుచేశారు. ఈ ఐదుగురిలో ఇద్దరు స్త్రీలు. స్థానిక కళాశాల విద్యార్థులు తమహాస్టల్‌భవనంపై పతాకం ఎగరవేశారు. నగరంలో ముఖ్యమైనచోట్ల పోలీసు బందోబస్తు చేశారు.

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, జనవరి 26: స్వాతంత్ర్య ప్రమాణం తీసుకుంటామని తెలియజేసిన ఐదుగురు కాంగ్రెస్ వారులలో నలుగురిని ఈ ఉదయం అరెస్టు చేశారు. వీరు నగరంలో అక్కడక్కడ ప్రమాణం తీసుకుంటుండగా అరెస్టులు జరిగాయి.

పూనాలో

పూనా, జనవరి 26: స్వాతంత్ర్య దినోత్సవం నగరంలో అనేకచోట్ల జరపబడింది. తొమ్మిదిచోట్ల ప్రముఖ కాంగ్రెసు నాయకులు జాతీయ జెండాలు ప్రతిష్ఠించారు. గాడ్గిల్ ప్రభృతులు ఉదయం విద్యార్థిసభలో ఉపన్యసించారు.

బొంబయిలో

బొంబయిలో ప్రధానకార్యక్రమం ఒకరి స్వంతభవనంలో జరిగింది. శ్రీమతి సరోజిని నాయుడు పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య ప్రమాణ అంతరార్థాన్ని వివరిస్తూ చిన్న ప్రసంగం చేసింది. మేయరుగారు నగిన్దాస్ మాస్టర్, యస్. కె. పాటిల్ మంత్రి కాసు బ్రహ్మానంద, ఎస్ కె. బైద్యా గార్లు వివిధభాషలలో ప్రమాణాన్ని చదివారు.

కాంగ్రెసు జీవించినన్నాళ్ళూ స్వాతంత్ర్యంకొరకు పోరాడుతూనే ఉంటుందనీ, స్వాతంత్ర్యం లభించిన మరుక్షణం కాంగ్రెసు లేకుండా పోతుందనీ, ప్రజలందరూ విశ్వాసంతో కాంగ్రెసు ఆశయాలను అనుసరించాలనీ సరోజినీనాయుడు ఉద్బోధ చేసింది.

కాంగ్రెస్‌లో చీలికలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, యీనాడు ప్రమాణం తీసుకొన్నవారందరూ "మేము ఒక్కటే" అని చాటాలనీ కాంగ్రెస్ పని ప్రజల విధి అనీ అది భ్రంశకాకుండా చూడవలసింది మనమేననీ కూడా ఆమె ఉద్ఘాటించింది.

ప్రమాణం 5 భాషలలో చదివారు.

చౌపాటీ బీచ్‌లో సభ జరపడానికి ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తిని ఈఉదయం అరెస్టుచేశారు. బోర్సాద్‌లో ఇద్దరిని అరెస్టుచేసినట్లు తెలుస్తోంది.

వర్ధాలో

వర్ధా వాణిజ్యకళాశాల విద్యార్థులూ, ఉపాధ్యాయులూ స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. గ్రామాలలో నిర్మాణకార్యక్రమం జరిపేదానికి ముందు సాంఘిక ఆర్థిక పరిస్థితులు తెలుసుకొనే నిమిత్తం 30 మంది విద్యార్థులు గ్రామాలకు వెళ్లారు.

సేవాగ్రాంలో

వార్ధాగంజి, జనవరి 26: నేడుఉదయము సేవాగ్రాంలో స్వాతంత్ర్య దినోత్సవములు జరిగెను. త్రివర్ణ పతాకము ఎగురవేయబడిన ఖాదీ విద్యాలయ ఆవరణలో పతాకవందనములు గానించిరి. ఈనాడు మైకొనవలసిన ప్రతిజ్ఞ మైకొనిరి. సూత్రయజ్ఞము, ప్రార్థనలు, ఏదోరూపమున నిర్మాణకార్యక్రమము జరుగును.

మహాత్ముని ఆదేశములను లెక్కజేయక ప్రజలు గానింపగల అల్లరులను, ప్రభుత్వ ప్రతికూల ప్రదర్శనములను వారించుటకై ఉదయమునుండియు పోలీసులు సేవాగ్రాము, వార్ధానగరముల యందలి ప్రధాన రాజమార్గములలో గస్తీ తిరుగుచున్నారు. ఆ. ప్రె.

స్వతంత్ర దినోత్సవాల సందర్భంలో జరిగిన కార్యక్రమంలో చెప్పుకోదగిన అంశ మొకటి ఉంది. ఖాదీ అమ్మకాలు కొత్తపద్ధతిలో జరిగాయి. అంటే కొనుక్కొనేవారు డబ్బుతోపాటు కొ. తనూలు నిచ్చేపద్ధతి అన్నమాట. మొట్టమొదట సేవాగ్రాంలోని నలుగురు బీదలు కొన్నారు. ఇద్దరు పురుషులూ స్త్రీలూ.

తిరువళ, పమీపంలోని ఒక గ్రామాన్ని సుభిక్షపరచాలనే ఉద్దేశంతో ఇక్కడి వివిధ సంస్థలకు చెందిన 250 మంది పౌరులు కట్టలూ, బుట్టలూ, పారలూ పుచ్చుకొని బయలుదేరారు. వీరు ఒక పంక్తిలో నడిచి వెళ్తూ, సర్ల దలిచిన గ్రామానికి ఒక మైలు దూరంలో ఉండగా, పోలీసు మురా ఒకటి వచ్చి అడ్డగించింది. కానూగాంధి నాయకత్వాన ఉన్నవారు చెదిరిపోమన్నారు. పోలీసువాళ్లు ముందుకు పోవడానికి వీలులేదన్నారు. కొన్ని గంటలు గడిచాక జిల్లా మేజస్ట్రేటు కీవిషయం తెలిసి పోలీసువారిని వెనక్కి రావలసిందని పిలిపించాడు. సేవాగ్రాంవారి కార్యక్రమం జరిగింది.

ఖాదీ విద్యాలయంలో పతాక వందన సందర్భంలో స్వామి ఆనంద్ పతాకగీతాన్ని కూర్చి ప్రసంగించారు.

జోహాన్సుబర్గులో

స్థానిక భారతీయులు ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు ఆధ్వర్యాన సమావేశమై, భారతీయుల స్వాతంత్ర్య కోరికను బలపరుస్తూ, భారతీయ నాయకులను వెంటనే విడుదల చేయాలని భారతదేశ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అస్వతంత్రులకు కాంగ్రెస్ మార్గదర్శి

మద్రాస్ విద్యార్థి కాంగ్రెస్‌లో ఆచార్యరంగా అభిభాషణ

చెన్నపురి జనవరి 27: భారత విద్యార్థి కాంగ్రెసు చెన్నపట్టణమహాసభ నేటిమధ్యాహ్నం సెంట్రల్ కాలేజీ హాలులో కేంద్ర శాసన సభ్యులు ఆచార్య యన్. జి. రంగాగారి అధ్యక్షతను సమావేశమైనది. మరి కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు మహాసభ ప్రారంభోపన్యాసం చేశారు. త్రివర్ణ జాతీయపతాక చిహ్నముతోనూ, ఖద్దరు వస్త్రధారులు నూర్గురు కొలది విద్యార్థులు సభను అలంకరించారు.

సభ కరుదెంచిన ప్రముఖులలో శ్రీమంతులు పి. యస్. ముత్తురంగ ముదల్యార్, మొపలిగంటి తిరుమలరావు, పి భక్తవత్సలం, వి. ఆర్. కాలప్ప, మాగంటి బాపినీడు, అమ్ముస్వామినాథన్, బి యస్. మూర్తి మొదలైనవారున్నారు.

జాతీయగీతములతో సభ ప్రారంభమైనది. శ్రీమతి సరోజినీదేవి, ఆచార్య ఆగర్వాల్, భరతన్ కుమారప్ప, పులుసు యూనస్ కబీరు, యన్. కె. పటేల్ గార్లు పూడి సీతారామశాస్త్రి గార్లు సభకు సందేశాలంపిరి.

రంగాగారి కాంగ్రెసు పథప్రదర్శనం

చెన్నపట్నం, జనవరి 27: స్వరాజ్య సమరంలో విద్యార్థులు సారథికంగా పాల్గొనవాలంటే కాంగ్రెసు తత్త్వమేమో సరిగా తెలుసుకోటం అవసరమని యన్. జి. రంగాగారు మద్రాస్ స్టూడెంట్స్ కాంగ్రెసు మొదటి వార్షికసభలో అధ్యక్షోపన్యాసం చెబుతూ ఇలా వివరించారు:

కాంగ్రెస్ తత్త్వం

సామ్రాజ్య విరుద్ధకృషి మనది. దీని కాధారం జాతీయత. యూరప్ జాతీయత వేరు, పరాధీనుల జాతీయత వేరు. యూరప్ జాతీయత పాశ్చాత్య ధనపతిత్వంతోడి సామ్రాజ్య తత్త్వం పెంచుకోవచ్చు కాని మన జాతీయతవల్ల మనజాతి స్వాతంత్ర్యము, లోక శాంతి సిద్ధించగలవు. ఇవి యూరప్‌లో అంతర్జాతీయతకు అతీతమైనది

శత్రుతత్వాలు

అంతర్జాతీయత పెంపొందిం చాలని ధనస్వామ్యాన్ని బలపరస్తూ అన్యప్రజల జాతీయతను నాశంచేస్తూ వారల స్వేచ్ఛలను నులిమివేస్తున్నవి. ఫాసిజం ఇంపీరియలిజంఅనే రెండు మహామారులు. ఎలాంటివి హతంచేయడం? పరాకు దేశాల్లో విప్లవోద్దీపితమైన జాతీయత విజృంభించి, సామ్రాజ్య స్వదేశాల్లో జాతీయసాంఘిక విప్లవం విజయపడ్డప్పుడు ఈ కీళ్లులు కూలిపోగలవు. ఈ రెండుగులు సర్వవ్యాప్తంగా ఉన్నప్పే వీటి ప్రతికూల శక్తులున్నూ సర్వవ్యాపకంగా ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడాలి. ఇలా లోకకార్యం నెరవేర్చవలసినవారమని గ్రహించాలి.

మన ఉద్యమం

ఇటీవలను, ఈ యుద్ధంలోను మన జాతీయోద్యమం పరవడిని గ్రహించవలసి ఉంది. ఏషియా వాసులందరి స్వాతంత్ర్యోద్యమాన్ని కాంగ్రెసు ఆగస్టుతీర్మానంలో ఆదరించింది. రంగజాతులవారందరి స్వేచ్ఛ సంగతి చేబట్టి గాంధీమహాత్ముడు మరొక అడుగు ముందుకుపోయినాడు. 112500 లక్షల మందికి 12500 మంది లోబడి ఉన్నారు. ఈ పోరాటంలో ఏకంకమ్మని సన్నద్ధులై చైనాకు పోరింది ఉన్నాడు. భారత స్వాతంత్ర్యమును చాంగ్‌కైషేక్ సమర్థించివాడు. ఇదంతా నేను చెప్పినట్లు ఏకోద్యమలక్షణమే - 1945 లో కాంగ్రెసు పరతంత్రజాతులన్నిటిస్వాతంత్ర్యమూ అభిలషిస్తున్నది. కాంగ్రెసు జాతీయతి పరాధీన ప్రజల స్వాతంత్ర్య సమరాలకి అగ్రగామిగా ఉంది. కాంగ్రెసుది ఒకటవ మార్గంకాదు. ఆకాశం లాగా విశాలం.

కాంగ్రెసు కర్తవ్యం

స్వరాజ్యం గాంధీకే కాంగ్రెసు పని తీరిపోగుందనే వాళ్ళమాట నేను ఒప్పుకోను. 1939 దాకా అనుకున్నట్లు స్వరాజ్యమంటే రాజకీయంగా స్వతంత్రం కావడమే ననుకుంటే ఎవరు చెప్పింది నిజమే కాని మన స్వరాజ్యభావన ఇంకా విశిష్టమైనది. ఇప్పటికన్న న్యాయమైన సంఘ వ్యవస్థ ఏర్పడాలని కాంపూర్ కాంగ్రెసులో తీర్మానించగా 1942 బొంబాయి ఆగస్టు తీర్మానంలో రాజ్యాధికారం యావత్తూ పాలకులు చేసేవారిపరమే కాగలదని హామీఉంది. కిసాన్ (రైతు) మజ్దూర్ (కార్మిక) ప్రజారాజ్యమే కాంగ్రెసు పరమావధి అనిగాంధీగారు 1945 లో చాటిన వోత్సాహం కలిగించారు

కనుక రాజకీయంగాను, ఆర్థికంగాను స్వరాజ్యం లభించటమే కాక లోకంలో పరాధీనులంటూ లేకుండా ప్రపంచసమ్మేళనం ఏర్పడితేగాని మన కర్తవ్యం పూర్తికాదు.

కాంగ్రెసు కర్థంకాంగ్రెసు తత్త్వం ఆకళింపు చేసుకుంటే ఈ స్వరాజ్యసమరాల (అంతర్యుద్ధాల) సామ్రాజ్య దోస్తాళ్లకు నివృత్తి తెలుసుకోగలం. అందుకు విప్లవశక్తిగా వుంటూది జాతీయత. ద్రవ్య సామ్యత కలవలతగిన ఉరవడి కలుగుతుంది. ప్రజారాజ్యంద్వారా వ్యక్త మౌతుంది కాంగ్రెసుతత్త్వం. దానిఆయుధం సత్యాగ్రహం. కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యం లక్ష్యమని చూపుతుంది. 15 అంశాల నిర్మాణ కార్యక్రమం సామ్రాజ్య విధానాలకి ప్రత్యామ్నాయం కల్పించి ఆ ప్రజారాజ్యానికి నిచ్చెనగాఉంది. ఈ విప్లవ సమరంలో హింసకు తావులేదు. కావలసిందిలోకరాజ్యం. అందుకు ఉత్తేజపూరితుడిసెలోను, బందిఖానాలోను లభిస్తున్నది. ఇది మన స్వరాజ్యోద్యమతత్త్వం.

విద్యార్థులు

కాంగ్రెసు ఇలాంటితత్త్వం బోధిస్తూ విద్యార్థులనూ యువకులనూ దేర పిలుస్తోంది. కాంగ్రెసుకు విధేయులై విద్యార్థులు నడుచుకుంటే ఉత్సాహంగా పనిచేస్తే గొప్పకార్యం నెరవేర్చిన వారవుతారు. వారిత్యాగంవల్ల సేవవల్ల సంకెళ్ళు సడలిపోతవి. శాంతి సుఖంలో మహాత్ముని నాయకత్వాన సన్నాహపూర్వకంగా వారు చేసేదంతా ఆ ప్రజారాజ్య స్థాపనను కోటానుకోట్ల పరతంత్రప్రజల స్వేచ్ఛను సాధక మౌతుంది.

మంచి ఉడతలు

ఈ మహాకార్యానికి అందరి సాయం కావాలి ఉడతభక్తి తీసిపోయేదికాదు గాముల్లే నేరించిన ఉడతలపంటి పే కావాలి. ఆ భక్తి, ఆశ్రద్ధ, ఆ తాత్పర్యం ఉండాలి. వేరేవేరే తత్వాలు, వేరే వేరే నాయకులున్న నానారకాల వారిని ఇమిడ్చి ప్రయోజనం లేదు. అది ఐక్యతకాదు. అందువల్ల సర్కస్ నృత్యం కూడా మన కుండదు. అందువల్ల నిచ్ఛిత్తి, సర్వనాశం తప్ప మరేమీ లేదు. 1937-40 సంవత్సరాలలో, నానా రాజకీయపక్షాలకూ తొందరపాటుగా ఐక్యత కూర్చపోయి భంగపడ్డాం 1942-45 సంవత్సరాల్లో మరొక మహాపాఠం మన వీరుల రక్తధారలే మనకు బోధించినవి. కాంగ్రెసు బలవత్తరం కావాలి. విధేయతను పాటించాలి.

ఏకధ్యాన

ఆదర్శవంతమైన భక్తి శ్రద్ధలు నెల్లకి కావాలి. మనజాతీయోద్యమములో నమ్మదగని సంస్థలనూ, వ్యక్తులనూ దేర నియ్యక విద్యార్థులు ఏకధ్యానంతో కాంగ్రెసు మహాత్మునికి బాసటగా నిలబడగలరనే విశ్వాసం శ్రీ రంగాగారు వెలిబుచ్చారు.

పతాకవందనం

ఉదయం శ్రీ వి. కృష్ణన్‌గారు మెమోరియల్ హాలువద్ద విద్యార్థి పతాకాన్నెగుర వైచుగా, ఇతర దేశాలలో పతాకంకన్న తమ జాతీయ పతాకాన్నే ఎక్కువ ప్రధానంగా చూస్తూన్నారనీ ఆమాట విద్యార్థులు మరువరాదనీ చెప్పారు.

ప్రదర్శన ప్రారంభం

శ్రీ ఎం. భక్తవత్సలంగారు మెమోరియల్ హాలులో ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ శాంతి సమయంలో విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనం పుచ్చుకోకపోయినా పోరాట సమయంలో వైనా మంగళకు వచ్చితీరాలన్నారు. ప్రజలకు మన దుస్థితిని వర్ణించి నిద్రాణమై ఉన్న జాతి మేల్కొల్పి స్వతంత్రవీరుల నెయ్యాలన్నారు. శ్రీ జ్యోతికర్‌గారు అభినందనాలు చెప్పినమీదట 'జనగణ' మనగీతంతో సభ ముగిసింది.

ట్రేడ్ కౌన్సిల్ ఎన్నిక

రామదాస్ పంతులుగారి మరణంవల్ల ఖాళీ అయిన నియోజక వర్గానికి జరిగిన ఎన్నిక సందర్భంలో పోట్లలక్కిలపు 30 తేదీ పార్టుసెంట్ జార్జి అసెంబ్లీ హాలులో జరుగును.

లక్ష్మీకాంతం హత్యకేసు

8 గురు ముద్దాయిలపై ఛార్జిషీటు

చెన్నపురి, జనవరి: 27 లక్ష్మీకాంతం హత్యకేసులో ఇవాళ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఉస్మాన్ అలీగారి ఎదుట పడిచేలు, నాగలింగం, త్యాగరాజభాగవతార్ కృష్ణన్, శ్రీరాములునాయుడు, ఆర్యవీరశీనన్, రాజాబాదర్, ఆత్మగం లపై వీరంతా కుట్రజేసి లక్ష్మీకాంతం చావుకారకులయ్యారని పోలీసువారు ఛార్జిషీటు దాఖలు చేశారు. త్యాగరాజభాగవతార్, కృష్ణన్‌లు జామీనుమీద ఉన్నారు. మిగతావారిని పోలీసులు ఈ కోర్టులో హాజరుపెట్టారు.

1944 అక్టోబరు 20 వ తేదీ, నవంబరు 8 వ తేదీల మధ్య ముద్దాయిలంతా జరుపదం ఇంకా కొందరు తెలిసినవారు తెలియని వారి సహాయంతో మూలక్ష్మీకాంతాన్ని దంపారని నేర మారోపించారు. జనరల్ కాలిస్సనోడ్డులో 8 వ తేదీన పడిచేలు నాగలింగం ఇద్దరూ చెరోకత్తితో లక్ష్మీకాంతాన్ని పొడిచారనీ, ఆర్యవీరశీనన్, రాజబాదర్, ఆత్మగం ఆ ప్రాంతాల కాపుకుని ఉన్నారనీ, త్యాగరాజభాగవతార్, కృష్ణన్, శ్రీరాములు నాయుడు హత్యకు పురికొల్పారనీ ప్రాసిక్యూషను కథనం.

రామలింగం, రాజగోపాల్, రాజరత్నం అన్నవారల సందర్భమున తగిన సాక్ష్యం దొరకనందున వారిని వదలివెయ్యటానికి కోర్టువారి అనుమతిని తీసుకున్నారు

రోర్‌నదిని బ్రిటిషుసేన చేరింది

పశ్చిమరంగయుద్ధగమనం

లండన్, జనవరి 26: జర్మనీ సరిహద్దును రెండుమైళ్ల దూరంలో వున్న హైనర్‌షీడ్డును ఆక్రమించి అమెరికన్ సేనలు ఆర్డీన్స్ యుద్ధరంగాన్ని రెండుగా చీల్చివేసినవని తృతీయ సైన్యంలో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆల్సేస్‌లోని ప్రధానపట్టణమైన హాజిలో వద్ద అమెరికన్ జర్మన్ సేనలు ఇంచుమించు ముఖాముఖిగా చేరివున్నవి. హాజిలోను తాము ఆక్రమించినట్లు జర్మన్ రేడియో చాలారోజుల క్రితమే ప్రకటించింది. ఇక్కడ మిత్రసేనలకూ, జర్మన్ సేనలకూ మధ్య 21 అడుగుల వెడల్పున హెడర్‌నది మాత్రమే వున్నది.

ఆర్డీన్స్‌నుంచి ఇప్పటికి జాబ్లోజులుగా జర్మనులు రస్తాలు, రైలుమార్గాలపైగా తిరోగమనం సాగిస్తూనే వున్నారు. కొందరు జర్మనులు రోర్‌నదిని దాటి వెనుకకు వెళ్లారు.

ఆర్డీన్స్‌ప్రాంత మధ్యభాగంలో అమెరికనులు గురువారం నాడు కొత్త ముట్టడి సాగించారని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటన. ఈ దాడులు సహా ఫెలెయిడ్‌కు తూర్పుగా, సెయింట్‌విత్‌కు ఉత్తరంగా జరిగినవి. జర్మన్ ఆక్రమిత ప్రాంతాన్ని ఒక్క దెబ్బన పునరాక్రమించాలన్నదే అమెరికనుల లక్ష్యం. అమెరికను సేనలు కొన్నిగ్రామాలను ఆక్రమించినవి. సెయింటు విత్ ప్రస్తుతం అమెరికనుల చేతులలోనే వున్నది. హైన్స్‌బర్గకు ఉభయ పార్శ్వాలనా బ్రిటిషు సేనలు ఇప్పుడు దెబ్బ తీస్తున్నవి.

బ్రిటిషు గస్రీనాయకులు రోర్‌నదిని చేరినట్టు జరగుచు డెంప్సీ సేనలతో వున్న రాయిటరుప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

బెర్లిన్‌కు 95 మైళ్లలో రష్యన్లు

డాన్జిగ్‌ను సోవియట్ దళాలు చేరినవి

లండన్, జనవరి 26: రష్యన్ సేనలు జర్మనీలో బ్రాండెన్‌బర్గ్ రాష్ట్రసరిహద్దును సమీపించినవనీ, బెర్లిన్‌నగరం ఈ రాష్ట్రంలోనే వున్నదనీ జర్మన్ విదేశవార్తాసంస్థ ప్రకటన తెలియజేస్తున్నది. సోవియెట్ దళాలు విజృంభించి పురోగమిస్తున్న పోజ్నాన్ మండలం సరిహద్దు జర్మన్ రాజధానికి దాదాపు 95 మైళ్ల దూరంలో మాత్రమే వున్నది.

సోవియట్ టాంకుదళాల అగ్రభాగాలు వెంట్‌షెన్, డ్రీవెన్ పట్టణాల దిగ్గా పురోగమిస్తున్నవి. ఈ రెండుపట్టణాలూ బెర్లిన్‌కు 100 మైళ్లదూరంలో బెర్లిన్ తూర్పుప్రష్యా రైలు మార్గంపై వున్నవి.

రష్యన్ సైనికదళాలు జర్మన్‌రక్షణలను భేదించి డాన్జిగ్‌వరకు వెళ్లినవని మార్షల్‌స్టాలిన్ ప్రకటన. తూర్పుప్రష్యాలోవున్న జర్మన్ సేనలన్నీ ప్రధాన నాజీదళాలతో చేరుపడినవని కూడా ఇదేప్రకటనవల్ల తెలుస్తున్నది. దాదాపు 2 లక్షలమంది జర్మన్‌సైనికులు ఇక్కడ రష్యన్ చక్రబంధంలో చిక్కుబడిపోయినారు. తూర్పుప్రష్యాకు, మిగత జర్మన్‌భూభాగానికి సంబంధం పూర్తిగా తెగిపోయింది.

జర్మనుల మనోనిబ్బరం

రష్యన్ సేనలు బ్రాండెన్‌బర్గ్ రాష్ట్ర సరిహద్దును దాదాపు చేరినవి కాబట్టి బెర్లిన్ నగరవాసులు ఈ ప్రమాదాన్ని గుర్తించారనీ, గంభీరంగా కనిపిస్తున్నారనీ, అందరూ మిలిటరీ పరిస్థితినుకుని చెచర్చిస్తున్నారనీ జర్మన్ విదేశ వార్తాసంస్థ ప్రకటన తెలియజేస్తున్నది. ఏది ఎల్లాగైనప్పటికీ జర్మన్ రాజధానిలో ఖంగారు, అలజడి మాత్రం లేవట. 1940 లో ఫ్రాన్సుమీదనూ, 1943 లో ఇటలీలోనూ ఏర్పడిన పరిస్థితికీ, ఈనాటి బెర్లిన్ పరిస్థితికీ ఎక్కడా పోలికలేదట. ఇతరకెన్నడూ కనబడనంత స్థిరసంకల్పాన్నీ, మనోనిబ్బరాన్నీ జర్మనులు కనబరుస్తున్నట్లు ఈ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నోడెర్‌బర్గ్ పతనం

రష్యన్ సేనలు ఓడర్ నదిని ఇంకా అనేకచోట్ల దాటినవని మాస్కోరేడియో ప్రకటన. తూర్పుప్రష్యాలో ఇన్‌స్టర్‌బర్గకు 22 మైళ్ల

గాంధిజమా? బోల్షివిజమా?

విద్యార్థి కాంగ్రెసు పేరుతో విద్యార్థులను కాంగ్రెసుయొక్క నాయకత్వము క్రిందికి తీసికొని రావలెనని మేము ప్రయత్నించగా విద్యార్థులలో ఐక్యతను చెడగొట్టుచున్నామని మమ్ము విద్యార్థి ఫెడరేషన్ వారు తీవ్రముగా నిందిస్తున్నారు కొంతమందిఅమాయకులైన కాంగ్రెసువాళ్లు కూడ ఈభ్రమలో పడుతున్నారు. ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి నాకు ద్దరు వచ్చి ఇటులనే వాదించిపోయినాడు. ఆయన తానొక కమ్యూనిస్టునని ఒప్పుకొన్నాడు. విద్యార్థి ఫెడరేషన్ లన్నిటిలోను ప్రధానోద్యోగులు కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగా నుండుట లోకవిదితమే.

ఇటులనే మేమొకరైతుసంఘమును కాంగ్రెసు క్రిందికి తీసికొనే ప్రయత్నించగా ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు గడిచూడు గోపాలరావు కార్యదర్శులు నందూరి ప్రసాదరావు మహాకార్యదర్శులు మాకొక్కాముల నాగభూషణం అఖిల భారతకిసాన్ కమిటీ సభ్యులు చలపాని వాసుదేవరావుగార్లు రైతులలో ఐక్యతను చెడగొట్టుచున్నామని మమ్ము నిందించుచున్నారు. వీరందరును పేరుపడిన కమ్యూనిస్టులు. అఖిలభారత కిసాన్ కమిటీలో అటు ఇటు ఊపులాడే స్వామిసహజానందసరస్వతిగారు తప్ప మిగిలిన సభ్యులందరును కమ్యూనిస్టులే. ఇటుల కమ్యూనిస్టులు తమకు కాంగ్రెసువాళ్ల జైళ్ళలోపడవేయబడినందున కలిగిన అవకాశమునుగైకొని తమనాయకత్వము క్రిందకు తమ ఎర్రజెండా

శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు

క్రిందకు విద్యార్థి ఫెడరేషన్‌లను రైతు సంఘములను నడుపుచుండగా మేము కాంగ్రెసునాయకత్వముక్రిందకు కాంగ్రెసుయొక్క త్రివర్ణపతాకము క్రిందకు నడుపుటకు యత్నించగా ఐక్యతను చెడగొట్టుచున్నామని మమ్ము నిందించుట అక్రమము.

కమ్యూనిస్టుల వైఖరి

ఈ విద్యార్థి ఫెడరేషన్‌లయొక్కయు రైతుసంఘములయొక్కయు స్థాపనోద్దేశ్యములను గూర్చియు వీరి ఐక్యతానినాదముల స్వభావ స్వరూపములను గూర్చియు 16-9-42 తేదీగల కమ్యూనిస్టు నాయకులగు కామ్రేడు పి. సి. జోషి, కామ్రేడు అధికారిగార్ల రిపోర్టులను చదివినచో బాగుగా గోచరించగలవు. ఆరిపోర్టులు ఆ దినములలో జరిగిన అఖిలభారత సెంట్రలు కమ్యూనిస్టు పార్టీలో అంగీకరించబడి, అమలులోనున్నవి. ఆ రిపోర్టులకు పూర్వపు చరిత్రను మనము కుప్పగూడి అనగాహన చేసికొంటిమా జర్మనీకి సోవియటు రష్యాకు సంధిపాసగియున్న కాలములో మన కమ్యూనిస్టులు బ్రిటిషు ప్రభుత్వమునకు అతిప్రియముగా వ్యతిరేకులై గాంధీజీ మొదలైన కాంగ్రెసు నాయకులను నిందవాదులుగా నున్నారనియు ఇంకను తీవ్రమైన తీర్మానములు చేయలేదనియు ఖండించిరి.

బ్రిటిషు ప్రభుత్వము వీరి నందరిని జైళ్లలో పడవేసినది. జర్మనీకిని రష్యాకును యుద్ధము ప్రారంభమయి రష్యాకును ఇంగ్లాండుకును మైత్రి ఏర్పడిన పిమ్మట 1942 ప్రారంభము నుండియు వీరు ఇంగ్లాండుతో నీయుద్ధములో సహకారము పల్పాట కొప్పుకొనిరి. ప్రభుత్వము కమ్యూనిస్టులను విడుదల చేసెను. కమ్యూనిస్టులు ప్రజాయుద్ధమును ప్రతికడపెట్టి ఈ యుద్ధములో ప్రజలు సర్వవిధములను యుద్ధములో సహాయము చేయవలెనని బోధించసాగిరి. 1942 ఆగస్టులో కమ్యూనిస్టుపార్టీ మీదగల ప్రభుత్వపు నిషేధము తొలగించబడెను. అప్పటినుండి పత్రికాస్వాతంత్ర్యము వాక్స్వాతంత్ర్యము సభాస్వాతంత్ర్యము కమ్యూనిస్టులకు కలిగినది. బొంబాయి అఖిలభారత కాంగ్రెసు కమిటీలో 8 వ ఆగస్టు తీర్మానముయొక్క రెండుభాగములను కమ్యూనిస్టులు వ్యతిరేకించిరి. అత్యధికసంఖ్యాకులగు కాంగ్రెసువారు ఆతీర్మానమును చేసినందున కాంగ్రెసు సంఘములపై నిషేధములు విధింపబడెను. 9 వ ఆగస్టు తేదీన తండోపతండములగ కాంగ్రెసువారులు బైరుచేయబడిరి. ఆ తేదీనుంచి దేశములో కొప్పళింపు రాటము ప్రారంభమయ్యెను. దానిని అణచివేయుటలో కమ్యూనిస్టులు ప్రభుత్వమునకు తోడ్పడుచుండిరి. ఇంకను చాలమంది విద్యార్థులు కాలేజీలను విడిచిపెట్టియుండిరి. అట్టికాలములో సెప్టెంబరునెల మూడు నాలుగు వారములలో వరుసగా కొన్ని దినములు అఖిలభారత సెంట్రలు కమ్యూనిస్టుపార్టీ సమావేశమయ్యెను. ఆ పార్టీపైన నిషేధము తొలగినదిమ్మట జరిగిన ప్రథమ సమావేశమదే గావున అది చాలా ప్రాముఖ్యమైనది. అందుకు సమర్పింపబడిన అ గీకరించబడిన కామ్రేడు జోషి కామ్రేడు అధికారిగార్ల రిపోర్టులకూడ చాల ముఖ్యమైనవారికి ప్రమాణములగ నున్నవి

మూడుమంత్రాలు

16-9-42 తేదీగల కామ్రేడు జోషి రిపోర్టులో గాంధిజమునుగూర్చియు విద్యార్థుల కీవ్యవలసిన నినాదములనుగూర్చియు ఇటుల వ్రాయబడినది: "గాంధిజమా, లేక బోల్షివిజమా అనేసమస్య ఆగస్టు 9-వ తేదీన నగ్నస్వరూపంలో ప్రత్యక్షమైనది...కొన్నిసంవత్సరాలుగా బూర్జువావర్గం అనుసరించుచున్న పాలసీయొక్క పర్యవసానమే ఆగస్టు 9 ఘటనల అంతరార్థమని మన కామ్రేడ్స్ సరిగా గ్రహించలేదు. బూర్జువావర్గం అడుగుచున్న రాజకీయజూదమే ఈపోరాటరూపము దాల్చిన దనియు, దాని ఫలితము జాతీయధ్వంసమనియు కామ్రేడ్సు అవగాహనచేసికొనలేదు...ఇంతవరకు ఎన్నడుకూడా బూర్జువా జాతీయవాదానికి అనగా గాంధిజానికి మనబోల్షివిజానికి మధ్యనున్న వైరుధ్యం ఈమహాక్షోభములో వచ్చినంత స్పష్టముగా బైటపడలేదు...సరియైన సమయములో సరియైన నినాదములిచ్చి కళాశాలలకు విద్యార్థులు పోవునట్లు ఎఱుపవలసియున్నది. శాంతి కాపాడాలె అనేనినాదాన్ని విద్యార్థి ఉద్యమవిరోధిని కాపాడాలె అనే నినాదాన్ని యిచ్చి రెండిటిని సమన్వయపర్చాలె.....విద్యార్థిజనం సహజంగా కాంగ్రెసుకు అనుకూలురు. బూర్జువా పలుకుబడిలో నున్నారు.....ప్రతిసంస్థలోను ప్రతి రంగంలోను కమ్యూనిస్టుపార్టీయొక్క జనరల్ పాలిసీకి అనుగుణ్యంగా ఉండే నినాదాలను తదనుగుణంగా చేయాలె...కార్మికులలోను రైతులలోను మనకన్న ప్రత్యేక పలుకుబడి ఏమీ లేదు. విద్యార్థుల విషయంలో వివిధ రాష్ట్రాలలో వేరువేరుగా నున్నది. కాని విద్యార్థి వర్గాలు క్రమంగా మరలమన వైపుకు వస్తున్నారు. మరమాటను శ్రద్ధగా వింటున్నారు. వారు ఎంత త్వరగా మన వైపుకు వస్తారనేది మనము చేసే పనిపై ఆధారపడి ఉంటుంది .....కాంగ్రెసు పోరాటం క్రమంగా కమ్యూనిస్టు వ్యతిరేక పోరాటంగా మారుతున్నది...జాతికి నాయకత్వంవహించి దేశాన్ని ధ్వంసమ్నుంచి రక్షించగలిగినది మనపార్టి ఒక్కటే. ...ఐక్యతా ఉద్యమాన్ని మనపార్టి జరుపక్రింద ప్రారంభించాలె. మొదటిదశలో పార్టియేతర ఉపన్యాసకులను పిలవాలి. ప్రజలలో పనిచేయాలి. మన పార్టి నినాదాలను కర్తీశేషుండా ప్రజలలో ప్రచారం గావించాలె. మనదేశములో నేడు కమ్యూనిస్టు ప్రచారకులు తప్ప మరెవ్వరూన్నూ లేరని గుర్తించాలె ఐక్యతా ఉద్యమాన్ని నిర్మించడం నాయకత్వంవహించి నడపడం నేడు భారత కమ్యూనిస్టు పార్టియొక్క ప్రధానకర్తవ్యం" అని వ్రాయబడినది.

ఐక్యతాఉద్యమం అంతరార్థం

ఐక్యతా ఉద్యమమనగనేమో కామ్రేడు అధికారి రిపోర్టులో నిటుల చెప్పబడినది: సోవియటు యూనియనుపై హిట్లరు ఎస్టుల కీవ్యవలసిన నినాదములనుగూర్చియు ఇటుల వ్రాయబడినది: "గాంధిజమా, లేక బోల్షివిజమా అనేసమస్య ఆగస్టు 9-వ తేదీన నగ్నస్వరూపంలో ప్రత్యక్షమైనది...కొన్నిసంవత్సరాలుగా బూర్జువావర్గం అనుసరించుచున్న పాలసీయొక్క పర్యవసానమే ఆగస్టు 9 ఘటనల అంతరార్థమని మన కామ్రేడ్స్ సరిగా గ్రహించలేదు. బూర్జువావర్గం అడుగుచున్న రాజకీయజూదమే ఈపోరాటరూపము దాల్చిన దనియు, దాని ఫలితము జాతీయధ్వంసమనియు కామ్రేడ్సు అవగాహనచేసికొనలేదు...ఇంతవరకు ఎన్నడుకూడా బూర్జువా జాతీయవాదానికి అనగా గాంధిజానికి మనబోల్షివిజానికి మధ్యనున్న వైరుధ్యం ఈమహాక్షోభములో వచ్చినంత స్పష్టముగా బైటపడలేదు...సరియైన సమయములో సరియైన నినాదములిచ్చి కళాశాలలకు విద్యార్థులు పోవునట్లు ఎఱుపవలసియున్నది. శాంతి కాపాడాలె అనేనినాదాన్ని విద్యార్థి ఉద్యమవిరోధిని కాపాడాలె అనే నినాదాన్ని యిచ్చి రెండిటిని సమన్వయపర్చాలె.....విద్యార్థిజనం సహజంగా కాంగ్రెసుకు అనుకూలురు. బూర్జువా పలుకుబడిలో నున్నారు.....ప్రతి సంస్థలోను ప్రతి రంగంలోను కమ్యూనిస్టుపార్టీయొక్క జనరల్ పాలిసీకి అనుగుణ్యంగా ఉండే నినాదాలను తదనుగుణంగా చేయాలె...కార్మికులలోను రైతులలోను మనకన్న ప్రత్యేక పలుకుబడి ఏమీ లేదు. విద్యార్థుల విషయంలో వివిధ రాష్ట్రాలలో వేరువేరుగా నున్నది. కాని విద్యార్థి వర్గాలు క్రమంగా మరలమన వైపుకు వస్తున్నారు. మరమాటను శ్రద్ధగా వింటున్నారు. వారు ఎంత త్వరగా మన వైపుకు వస్తారనేది మనము చేసే పనిపై ఆధారపడి ఉంటుంది .....కాంగ్రెసు పోరాటం క్రమంగా కమ్యూనిస్టు వ్యతిరేక పోరాటంగా మారుతున్నది...జాతికి నాయకత్వంవహించి దేశాన్ని ధ్వంసమ్నుంచి రక్షించగలిగినది మనపార్టి ఒక్కటే. ...ఐక్యతా ఉద్యమాన్ని మనపార్టి జరుపక్రింద ప్రారంభించాలె. మొదటిదశలో పార్టియేతర ఉపన్యాసకులను పిలవాలి. ప్రజలలో పనిచేయాలి. మన పార్టి నినాదాలను కర్తీశేషుండా ప్రజలలో ప్రచారం గావించాలె. మనదేశములో నేడు కమ్యూనిస్టు ప్రచారకులు తప్ప మరెవ్వరూన్నూ లేరని గుర్తించాలె ఐక్యతా ఉద్యమాన్ని నిర్మించడం నాయకత్వంవహించి నడపడం నేడు భారత కమ్యూనిస్టు పార్టియొక్క ప్రధానకర్తవ్యం" అని వ్రాయబడినది.

ఐక్యతాఉద్యమం అంతరార్థం

ఐక్యతా ఉద్యమమనగనేమో కామ్రేడు అధికారి రిపోర్టులో నిటుల చెప్పబడినది: సోవియటు యూనియనుపై హిట్లరు ఎస్టుడు దాడి చెయ్యనప్పుడే యుద్ధం ప్రపంచ ప్రజల దరికి స్వాతంత్ర్యయుద్ధముగా నూరినది....ఎందుకల్లనంటే సోవియటు యూనియను నేడు ప్రపంచ ప్రజలందరికి నాయకత్వంవహించి పోరాడుచున్నది... ఈ యుద్ధములో పాల్గొనడము వల్లను రక్షణకేంద్రాలను బలపర్చడంవల్లను మాత్రమే మనదేశములోని ప్రజలు ఐక్యతను పొందాలి...ఈ రోజున యుద్ధాన్ని జయప్రదంగా నిర్వహించడంద్వారా ఐక్యతకై కృషిచేతాము" అని యున్నది. ఇంతేగాక ఆగస్టు 9 వ తేదీకి పిమ్మట జరిగిన అల్లరుల కన్నిటికి గాంధీజీని కాంగ్రెసునాయకత్వమును బాధ్యులుగా చేయుచు ఆ రిపోర్టులో నిటులన్నది: "అఖిలభారత కాంగ్రెసు కమిటీలో స్పష్టమైన కార్యక్రమమే మీ యొక్క ఇవ్వబడనందున అటుపిమ్మట జరిగినసంఘటనలన్నియు పట్టి అరాజకచర్యలేనన్నిని, కాంగ్రెసునాయకత్వానికి ఈ అరాజకచర్యలకు ఎట్టిసంబంధము లేదన్ని అనేకులు భావిస్తున్నారు. ఇదిపరికాదు. మొందటి రెండురోజులలో జరిగిన ఘటనలు ఎట్టి కార్యక్రమములేని అరాజకచర్యలేనని చెప్పవచ్చును. కాని అటుపిమ్మట ఆ ఉద్యమములో కొందరుప్రవేశించి దానికి స్పష్టమైన స్వరూపాన్ని యిచ్చినారు కాంగ్రెసుకార్యకర్తవ్యములో రెండవదిగా చెందిన రాజేంద్రప్రసాదు, పటేలు, గాంధీజీ మొదలైనవారు సూచించిన స్వరూపమే దేశములో వ్యాపించినది" ఆ రిపోర్టులోనే మరికొంచెం కాంగ్రెసునాయకత్వములో ఫాసిస్టు భక్తిరేకవాదులైన జపానులాల్ నెహ్రూ, అబుల్‌కలాం ఆజాదు ముదలగు మొదటిముగా గారు దేశరక్షణ కార్యాలను ఒక్కసారి భగ్నంచేస్తే ప్రభుత్వం కూలుతుంది దనిమిగ గాంధీ మొదలైన రెండవదిగా వారికి లొంగిపోయినారనిన్ని చెప్పబడినది. కమ్యూనిస్టు పార్టి తీర్మానములో "కాంగ్రెసు జాతీయోద్యమానికి దారితీస్తున్నట" అని చెప్పబడినది ఇప్పుడు గాంధీజీ ... పడలె

ఖిర్గపురం ఆంధ్రులు

హరిసర్వోత్తమరావుగారి హెచ్చరిక

ఖిర్గపురం, జనవరి 22: ఆంధ్రమహాసభ కార్యదర్శి గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మొన్న కలకత్తానుండి వచ్చి జనసంగీత సాహిత్య సమాజమందలి విద్యార్థులకును దగ్గింపు ప్రాథమిక విద్యార్థులకు మధ్యపటించారు. చేస్తున్నపని ప్రశంసించారు. నింపూరా స్కూలును కూడా చూచినారు.

న్యూసెటిల్మెంటు ఇన్‌స్టిట్యూటులో వీరి సన్మానించారు. ఇనటి ఆంధ్రులు ఆంధ్రమహాసభలో చేరవలెనని ఆంధ్రైక్యతను గురించి ప్రస్తావించారు. డా॥ సి. హెచ్. వీరభద్రరావుగారు హోమియోపైథ్యమునలన ప్రజాసేవ చేస్తున్నందుకు ప్రశంసించి ఇనటినుండి శ్రీకాకుళం వెళ్లారు.

పండిత నరేంద్రప్రసాదుగారి అరెస్టు

హైదరాబాదు, జనవరి 22: సుల్తాను బజారు ఆర్యసమాజ వార్షికోత్సవ సందర్భములో నిచ్చిన మూడు ఉపన్యాసముల కారకు హైదరాబాదు సంస్థాన ఆర్యప్రతినిధిసభా కార్యదర్శిగారైన శ్రీ పండిత నరేంద్రప్రసాదు సర్సేనాగారిని హైదరాబాదు పోలీసు, 87 హైదరాబాదు డివిజన్సూపరింటెండెంటు క్రింద 21 న తేదీ శనివారం రాత్రి పదిన్నరగంటలకు ధూళిపేట ఆర్యసమాజ వార్షికోత్సవములో ఉపన్యసించనచ్చుచుండగా అరెస్టుచేసిరి. (స్వ. వి.)

ఆంధ్రాభ్యుదయోత్సవాలు

కాకినాడలో శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 24: సోమవారం సాయంకాలం పి. ఆర్. కాలేజీలో ఆంధ్రాభ్యుదయోత్సవముల సందర్భమున జరిగిన సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగ నుండిరి. శ్రీ ఏకాంబరంగారు ప్రార్థనగీతములు పాడిరి శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు, శ్రీ జమ్మలమడక మాధవరావు యశస్కరగారు రాచకీయము సాంఘికము, చారిత్రకము గురించి ఉపన్యసించిరి. శ్రీ రాళ్లబండి సుబ్బారావుగారు ఆంధ్రచరిత్ర విమర్శగావించిరి.

శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు పన్యసించుచు ప్రజాజీవితానికి పాస్వతానికి సంబంధముండేటట్లు చేసినప్పుడే ఆంధ్రాభ్యుదయము చేకూరుననియు, రాచకీయదాస్యము తొలగుననియు, సంఘస్థితిలో మార్పు తెచ్చే సారస్వతం బయలుదేరినప్పుడే ప్రజలలో నూతన వికాసమేర్పడుననియు, తెలుగుభాషలో ఆంధ్రజీవితం ప్రతిబింబించే గ్రంథాలు బయలుదేరాలనియు, "నాదేశము, నాభాష" అనే రెండు మంత్రాలు భవిష్యత్ పౌరులైన విద్యార్థులు ఆలపించుచుండవలెననియు అన్నదే జాతిలో నూతనశక్తి ప్రజ్వల్లనాయ చెప్పిరి.

శ్రీ జమ్మలమడక మాధవరాయ శర్మగారు సాహిత్యానికి ప్రజాజీవితానికి గల భౌతిక, ఆధ్యాత్మిక సంబంధాల నిరూపించుచు గంభీరమైన ఉపన్యాసము గావించిరి. జీవనంలో ఉత్సాహాన్ని, ధీశక్తిని, పెంపొందించడానికి, ఆనందమధువును పుచ్చుకోడానికి పాటి తాత్పర్యాన్ని ఉపయోగించాలని సాహిత్యం, విజ్ఞానం ప్రజాహృదయాలలో బాగా ప్రతిష్ఠితం కావాలరి. సాహిత్య ప్రేరణశక్తి ఆత్మశ్రేయంకే కనిపిస్తుందనే సంగతి మరువరాదరి.

శ్రీ రాళ్ళబండి సుబ్బారావుగారు ఆంధ్రచరిత్ర పరిశోధక మండలి గారి కృషి వివరించి చెప్పిరి. చరిత్ర సమగ్రంగా వ్రాసే ప్రయత్నాలు చేస్తున్నామనిరి. దేశములో నూతన రాజ్యాంగ పరిస్థితులు ఏర్పడవలసియున్నప్పుడు పూర్వపు జాతులు ఏ విధముగ పరిపాలించిరో, అప్పటి రాజకీయ, సాంఘిక మతవిషయాలు లెట్లున్నవో తెలుసుకోవడం చాల అవసరమనిరి. వీటి వలన ముందు పరిపాలనాసంఘము వారికి కలిగే యిబ్బందులు పరిష్కారము చేసికొనవీలగునని. తాము చేసే చరిత్ర పరిశోధనకు ఆంధ్రులందరు తమకు దొరకిన తాళపత్రములు, తామ్రశాసనములు మొదలైనవి యిచ్చి తోడ్పడగలందులకు హెచ్చరించిరి. చరిత్ర పరిశోధనఫలితంగా ఆంధ్రులు వేరు, తెలుగువారు లేరనియు, ఆంధ్రులు విశ్వామిత్ర సంతతివారనీ, ఆయన 50 మందిని పతకుడ కావాలని దక్షిణాపథమునకుపోయి అనార్యజాతులతో నివసించాలని శపించి పంపాడనీ, వారు ద్రవిడులలో కలిసి సగం ఆర్యజాతివారయినారనీ చెప్పిరి తెలుగువారు ఆనబడేజాతి అప్పటికి వేరుదేశములో నుండెనని రెండవ నందివర్మ తామ్రశాసనముబట్టి తెలుస్తున్నదనిరి. 6 వ శతాబ్దములో ఆంధ్రులు తెలుగువారిలో కలిసియుండిరి అప్పుడు ప్రాకృతభాష వాడుకలోనున్నది. నిజమైన భారతదేశ చరిత్ర వ్రాయుటకు ఇండియన్ హిస్టరీ కాంగ్రెసువారు పూనుకొన్నారనియు యిట్టిరీతి ఆంధ్రులు ముందంజవైరి తమ సమగ్ర చరిత్ర తయారగునట్టి కృషి గట్టిగా చేయవలయుననియు హెచ్చరించిరి. పైవాయాత్రికులు అనేకగ్రంథములు యీ దేశం నంచి తీసికొనిపోయి తిరిగి మోసే స్ట్రీన్‌లో ఉంచారు. వాటిని సేకరించి పనిచేయవలెననిరి.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్రులు ఉత్సాహాన్ని కార్యదీక్షలోకి జేవలెనని, ఆంధ్రులలో గొప్పవారు త్యాగరాజేనని అట్టిగాని స్మారకోత్సవములు ఆంధ్రదేశములో హెచ్చుగా కనబడకపోవటం విచారణీయాంశమనీ, యీనాడు తిరువాడిలోను దక్షిణాదిని జరిగే మహోత్సవములు ఎల్లకాలము జరుగుతవని ఆశించ వీలులేదనియు, త్యాగరాజ గీతముల పూజించు భారము ఆంధ్రులపైనున్నదనీ, ఆంధ్రులు తమిళులంటే ద్వేషభావముతో చూడరాదనీ వారిలోని విశేషమును గమనించి వారివల్ల మనము నేర్చుకొనవలసిన గుణపాఠములు చాల కలవనియు, త్యాగరాజకృతులు నేర్చుకొని వారి శిష్య పంపరల నిచట ప్రభవిల్ల చేయాలనీ, లేనియెడల ఆ మహా సంగీతధనము లుప్తమయిపోతుందనీ, ఆంధ్రరాష్ట్ర సంపాదన నిమిత్తం రాయలసీమ ఆంధ్రుల ఆపోహలు తొలగించి వారి సమస్యల మనము సానుభూతితో పరిష్కరించాలనీ ఆంధ్రులలో సత్రభావము, సఖ్యభావము, స్నేహభావము పెంపొందాలనీ ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాగారు జబ్బుపడితిరి సత్వర చెందుచున్నందుకు చింతించుచున్నామని, వారు ఆలస్యోద్యమముకు చాల ముందుకు తెచ్చివారనుటకు సంగీయము లేదనియు, రాబోయే రాయలసీమ సభ కడపలో జరిగినప్పుడు వారి కోర్కెలు మనకు అందజేయుదురనియు, వాటిని మనము అనుకూలముగా పరిష్కరించిన సందర్భమున వారు మనతో చేరి రాష్ట్రసిద్ధికి పోరాడుదురనియు చెప్పిరి.

శ్రీ బాయన వేంకటస్వామి పాత్రుడు. ప్రధాన కార్యదర్శి గారి వందనములతో నాటి కార్యక్రమము ముగిసెను. తర్వాత రెండు నాటికలు విద్యార్థులు ప్రదర్శించిరి.

గుంటూరు పట్టణ రజకుల సమావేశం

కోపరేటివ్ స్టోర్స్ స్థాపనకు ఏర్పాటు

గుంటూరు, జనవరి 24: పిడుగురాళ్ల కోటయ్యగారి అధ్యక్షతక్రింద గుంటూరు పుర రజకసంఘ సభ్యులు దాదాపు 500 మంది నిన్న సమావేశమై తమ వృత్తికి కావలసిన రాసాయనిక పదార్థాలు, కర్రలు, బొగ్గులు లభించడంలేదనీ, ఇందువల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామనీ ప్రకటించారు. తమ సంక్షేమము ఉపయోగార్థం ఒక కోఆపరేటివ్ స్టోర్సును స్థాపించు, తమకు అవసరమైన పరికరాలను తగ్గాగా లభ్యమయేటట్లు చేయవలసిందని గుంటూరుజిల్లా సహకార డిప్యూటీ రిజిస్ట్రారుగారికి విజ్ఞప్తి చేసుకున్నారు. విద్యార్థిసంఘ సెక్రటరీ ఇంటూరి సంకటేశ్వరరావుగారు సహకార స్టోర్స్ ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు అబ్దుల్ సలాంగారి యాజమాన్యమున ఒక కమిటీ ఏర్పడింది.

విద్యార్థుల సమావేశాలు

గుంటూరు, జనవరి 25: ఈ పట్టణ విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గం ఎస్ శ్రీరంగంగారి అధ్యక్షతను సమావేశమై అట్టి, విమూరు దేశభక్తుల ఉరితీతలను రద్దుచేయాలనీ, కాంగ్రెస్ నాయకులను విడుదల చేయాలనీ తీర్మానించారు.

పట్టణ విద్యార్థి మహాసభను ఫిబ్రవరి రెండవవారంలో జరపడానికి నిశ్చయించారు నిన్న సాయంత్రం సాధారణ సభ్య సమావేశంలో జిల్లా మహాసభకు ప్రతినిధుల నెన్నుకోవడం, హాస్టల్ రేట్లు పూటకు 6 అణాల చొప్పునా, నెలకు 19 రూపాయల చొప్పునా నిర్ణయించాలని కలెక్టరును కోరుతూ తీర్మానించడం జరిగింది.

బి. ఎన్. రైల్వే ఉద్యోగుల యాజమాన్యంపై గార్టెన్‌రీచ్ కంపెనీకి చెందిన ఆంధ్ర భక్తసమాజం (కలకత్తా) వారు తెలుగు పాఠశాల కొనసాగని ఆందోళన చేస్తున్నారు. రైల్వే అధికారులు ఈ పాఠశాలకు త్వరలో అనుమతి ఇవ్వవచ్చునని తెలుస్తున్నది. జనవరి 27 వ తేదీ నుంచి ఈ భక్త సమాజ యాజమాన్యాన ఏకాహ మహోత్సవం జరపబోతున్నారు.

చిలకలూరిపేట "త్రిడియేషన్ క్లబ్బు"

చిలకలూరిపేట, జనవరి 24: స్థానిక "త్రిడియేషన్ క్లబ్బు", వార్షికోత్సవం ఈ నెల 21 వ తేదీన శ్రీ జాగర్లమూడి కృష్ణస్వామిచౌదరిగారి అధ్యక్షత క్రింద జరిగింది సాయంత్రం అల్పాహార విందు జరిగింది సాయంత్రం "విజ్ఞాన నాట్యకళా సమితి" వారు "అపోహ" అనే నాటకాన్ని ప్రదర్శించారు. (స్వ. వి.)

విజ్ఞాన నాట్యకళా సమితి

చిలకలూరిపేట, జనవరి 24: ఈ నెల 22 వ తేదీన విజ్ఞాన నాట్యకళా సమితి అధ్యక్షుడు చట్టి నరసింహాచార్యులు (యల్. యం. పి.) గారు సమితి సభ్యులకును, పురప్రముఖులకును అల్పాహారందుచేశారు. చోడవరపు వెంకట శేషగిరిరావుగారు ఈ సందర్భంలో అధ్యక్షత వహించారు సమితి అభివృద్ధికి మెల వరపు గంధర్వశ్రేష్ఠిగారు, శంకర సీతారామయ్యగారు, చో॥ శేషగిరిరావుగారు, జనాబ్ బహీదియాగారు ఆర్థిక సహాయం చేస్తామని వాగ్దానం చేశారు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 27:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగుల) గ్రాత్తరకం మెషిన్‌పప్పు రిటాలీసులెం 64-12-0 66-0-0 వేరుసెనగ మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం 163-0-0 ఎక్సు పెల్లర్ (సేల్స్ టాక్సుతోసహా) 174-0-0 పెంకాయ మూడె 38 పౌనుగల దబ్బా 1-కి స్టాకులేదు కొప్పరి కాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0, 150-0-0: రెండోరకం కొరడుచేరి 95-0-0. 105-0-0: అముదము (మిల్ రిలీవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 200-0-0. పత్తెర: కాయలు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (పిల్లరదర) 48-0-0 పెట్లా బంగారు తులం 69-0-0. పీనువెండి తులము 100-కి (రెడి) 129-0-0 తులం వెండి 1-కి 1-5-3. సేల్స్‌టాక్సు ప్రత్యేకం.

లండన్ వెండి మార్కెటు

లండన్, జనవరి 26:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅛	25⅛
వాయిదా	25¼	25¼

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్రసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తివలని సుఖము, ఎవరితోనైనా గ్రాత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షకులవనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

రక్తహీనత — ఆరోగ్యమునకు ప్రాణమునకు హానికరము!

★ మానవ శరీర నిర్మాణములో రక్తమును తయారుచేయు అవయవములందు, లోపమున్నప్పుడు రక్తహీనత యేర్పడును.

★ మరియు, చాలకాలమునుండి మలేరియా, టైఫాయిడ్ యిన్‌ఫ్లూయంజా, కాల-అజార్ మొదలైన జబ్బులతో బాధపడుచుండుటవల్ల కూడ రక్తము క్షీణించును.

లివరెక్స

LIVEREX

రక్తహీనతకు సమ్యక్కమైన చికిత్స. ఇంజెక్షనుకు అనుకూలముగాను, బిల్లగాను, ద్రవరూపములోను దొరుకును.

ఇంజెక్షనుకు ... లివరెక్సు
లోపల సేవించుటకు ... లివరెక్సు ద్రవము / లివరెక్సు లోహముతో / లివరెక్సు బిల్లలు

సేవించుట సులభము. త్వరగా గుణమిచ్చును.
అందరు కెమిస్టులు డ్రగ్గిస్టులవద్ద దొరుకును.
బెంగాల్ యిమ్యూనిటి కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

MICHELIN TYRES

వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల, యుద్ధకృషికి తోడ్పడినవారయ్యెదరు

MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India :—

Messrs : PARRY & Co, Ltd. MADRAS.

టెండరు నోటీసు

కృష్ణా జిల్లాబోర్డు, చిలకలపూడి.

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, 1945-46 సంవత్సరమునకు కృష్ణాజిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సప్లయి చేసేటందుకు సీళ్లు టెండరు చిలకలపూడిలోని కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసులో 1945 సం॥ ఫిబ్రవరి 21-వ తేదీ సాయంత్రం 4 గంటలకరకుగాని, అంతకుపూర్వముగాని తీసుకొనబడును. టెండరు మనితులు దరఖాస్తుమీద పంపబడును రెండు రూపాయలు చెల్లించినమీదట టెండరు ఫారం దానికి సంబంధించిన కాగితములు జిల్లాబోర్డుఆఫీసు సెక్రటరీగారిదగ్గ యివ్వబడును.

జిల్లాబోర్డు ఆఫీసు, కృష్ణా, చిలకలపూడి. తి 20—1—45. } (Sd.) యమ్. హనుమయ్యా, ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు ఆఫీసు, కృష్ణా.

త్వరపడుడు! త్వరపడుడు!!

ఒంగోలులోపశువులసంతలు

వ్యావసాయిక పారిశ్రామిక చిత్రకళా వస్తుప్రదర్శనములు

1945 మార్చి 27 నుండి 31 వరకు ప్రదర్శనశాలలకై త్వరపడుడు. వివరములకు,

కార్యదర్శి,

పశువుల సంతసంఘము, ఒంగోలు.

పెరిస్తాం: "కాటేజ్" ఒంగోలు.

సి బాల్

కుకుపులు దద్దుర్లు గజ్జి మొటిమలు పగయిరాలకు శ్రేష్ఠమైన మందు.

బుడ్డీ ఖరీదు 6 అణాలు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేసినది.

The South Indian Mfg, Co, MADURA.

కాస-వటి

గడ్డలను, రొంపలను గొంతు బాధలను పోగొట్టు దివ్యౌషధము

శ్రీ ఆయుర్వేద సేవాశ్రమము

కలకత్తా - బ్రాంచి - కాకినాడ.

ఏజన్సీ వివరములకు:

మెస్సర్సు: గుడ్‌లక్ అండు కంపెనీ

సోలేఏజంట్సు, కాకినాడ.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:

"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"

నాన్తబీచిరోడ్, మదరాసు,

లోకల్ ఆఫీసులు:

యెన్‌ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, వరకువాకం.

బొంబాయిలోను, వర్తకు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించినమూలధనము	,,	33,48,561
రిజర్వుఫండు	,,	32,00,000
డిపాజిట్లు	,,	10,03,00 000పైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు యే బ్యాంకు ఆఫీసులైనప్పటికి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,

కార్యదర్శి

I. B. N 101

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన బేవిళ్లబలన ఆకలి తగ్గుట, విలేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు వీటి అన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలగు మార్పులే!

ఈ బాధల కన్నింటికి ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును (Acid) కడుపులో ఉపాయకరమైన ఏవిధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేరులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విలేచనములను కలిగించు మంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచి దుకాణములలోను కిమిస్టులవద్దను 4 కొన్సుల సీసాలలోను 12 కొన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాతావరణ మాత్రలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణి స్త్రీలకు యిక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి వికారములను కట్టించును. M-33.V

ఎవరికివారు స్వతంత్రించి ఆలోచించాలి

ఉస్మానియా పట్టభద్రులకు రామస్వామి మొదలియార్ సలహా

'కార్యదీక్ష చాలదు, భావదీక్ష కావాలి'

హైదరాబాదు, జనవరి 25: ఉస్మానియా విశ్వవిద్యాలయం సాలూరి స్మారకోత్సవం ఈ మధ్యాహ్నం కాచిగూడలో జరిగింది. స్మారకోపన్యాసం చెప్పిన సర్ రామస్వామి మొదలియారుగారికి డాక్టరు ఆఫ్ లా బిరుదం ఇచ్చారు. 261 మంది విద్యార్థులు పట్టాలు స్వీకరించారు వీరిలో 14 గురు విద్యార్థినులున్నారు.

భావస్వాతంత్ర్యం జనసమానీ, భావాలను ధైర్యంగా తెలియజెప్పవలసిందనీ స్మారకోపన్యాసంలో సర్ రామస్వామి గారు నొక్కివక్కాణించారు ఏదిక్కరో లేక ఏ తొద్దిమందో ఆలోచించటం, మిగిలినవారు స్వతంత్రం ఆలోచించకుండా లోబడటం పనికిరాదన్నారు.

స్వతంత్రంగా ఎవరికివారు ధీరుగా ఆలోచించాలి. అందువల్ల విశ్వవిద్యాలయ స్నాతకులు జాతిని కలతపెట్టే ప్రశ్నలను చక్కగా పరిష్కరించ గలుగుతారు.

శిక్షచాలా అవసరమని చెబుతున్నారు. కార్యశిక్ష చెబుతున్నారే గాని భావశిక్ష చెప్పటంలేదు.

మహాప్రశ్నలని యెవరికి వారు స్వతంత్రంగా పరిష్కరించుకోగల పద్ధతిని క్రమేపి పోతోందా?

ఇలాంటి ఆపద ఇంకా తప్పిపోలేదు. దేశనాయకులు రోకంటి పాటలాగా భావాన్ని సంకుచితపరచినందున మన దేశాభ్యుదయ వాంఛలు ఈడేరకున్నవి.

1935 ప్రభుత్వశాసనం జారీ అయిన సమయంలో అందరూ గర్జించారు. నానా తిట్లూ ట్టిపెద్దలు చెప్పినట్లు అలూపటం దేశభక్తిగాను బుద్ధిమంతనంగాను ఎంచారు. కాని ఇప్పుడొక విచిత్రం చూస్తున్నాం. అభ్యుదయం జోరుగా లేదు పరికదా గాటం తిరిగినట్లు ఒకే ఇరుసున ఒకేగాడిన ఆదేపని తిరుగుతున్నాం మహాత్మాగ్యం సాధించ బోతున్నామనుకున్న వాళ్లు ఇపుడు పదేళ్లతర్వాత వెనుదిరిగి చూచుకొని ఎక్కడున్నామే గొంగళి అంటే వేసినచోటనే ఉన్నానన్నట్టు బయలుదేరిన చోటికే మళ్ళీ వచ్చామని తెలుసుకుంటున్నారు.

మనం తేల్చవలసిన ప్రశ్నలన్నీ ఇపుడే తేల్చాలి. కాలహరణం కూడదు తరణం మించిపోకుండా చేయాలి. దరాచేయాలి భవిష్యత్తు సంగతే ఎంతవరకూ ఆలోచిస్తూ ఇప్పటి కర్తవ్యం ఉపేక్షించటం సబబా? బాధ్యులైన వాళ్ల దరూ ఉన్నంతలోనే ప్రజా యోగక్షేమానికి సాయశక్తులా కృషిచేయాలి. అదొకటే పర్యము - ఇంకేలా చేసినా విధాయకం త్రోసిపుచ్చిన వారవుతారు - దేశక్షేమాన్ని కాలదన్నినవారవుతారు.

ఇలాంటి సందర్భాల్లో నైజాం ప్రభుత్వంవారు వ్యవహార యోగ్యమైన ప్రణాళిక లవ్యవసాయాభివృద్ధికి, విద్యాసంస్కరణకు, పారిశ్రామికాభివృద్ధికి తలపెట్టడం హర్షించదగింది. పామరుల జీవన స్థాయిని పెంచి ఇప్పటికన్న వారు సుఖిస్తట్లు చేయడమే ప్రణాళికలన్నిటికి ముఖ్యోద్దేశం. పారిశ్రామికాభివృద్ధివలన పట్నంలోగాని పల్లెలోగాని పాటుపడేవారిబసును బాగుపడుతుంది కనకనే పరిశ్రమలు విస్తారం పెట్టాలంటున్నారు కాబట్టేయూ ఓడలు కడుతున్నాం విమానాలు కడుతున్నాం మోటార్లు చేస్తున్నాం అని చెప్పకుంటానికి కాదు.

దామాయిషా ఆదాయం పెరిగిన తమాషా మామూలువాళ్ళకి తగులాళ్ళం ఉండరు పాశ్చాత్యదేశాల్లో అపార సంపత్తి ఓపక్కన, అగాధ దారిద్ర్యం ఓపక్కన ఏర్పడబట్టే ధన స్వామ్యం నిండలపాలైంది పారిశ్రామికాభివృద్ధి స్వదేశీయాభివృద్ధి యెంత అవసరమో అన్ని ప్రాంతాలవారికి పారిశ్రామిక లాభం సమానంగా ఒనగూడేటు, కూలివారికి న్యాయంగా కూలి గిట్టేటట్టు, కొనేగాడికి సబబైన ధరలకు అమ్ముడయేట్లుకూడా చెయ్యటం అవసరమేనని రామస్వామి మొదలియారుగారు చెప్పారు.

1917 ఏప్రిల్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నైజాంగారు ఏ ఆదర్శాలు నెల్లపించారో అవే మన్మందు కూడా చూపెట్టుకొని విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలి ఉత్తమ విద్యార్థులయేవారు యూనిఫాం భావంలో ఒకటైనా నేర్చకోటం అవసరం. కూపస్థంగా ఉండకూడదనే సంగతి మీ విశ్వవిద్యాలయాధికారులు గ్రహించే ఉంటారని సర్ రామస్వామి గారు ఉర్దూ భాషలో విద్యాభ్యాస విషయం ప్రస్తావించారు.

వాషింగ్టన్, జనవరి 25: 2200 లకు పైగా పైకులు ప్రయాణం చేయుచుండిన ఒక నావ యిటీవల యూరోపియను సముద్రాలలో శత్రుచర్యకల్లు మునిగినది. 248 పైకులు చనిపోయారు. 517 తప్పిపోయినారు. తతిమవారు రక్షింపబడ్డారు.

ఆహార పరిస్థితులు

కొన్నిమాసములపాటు అదుర్దా వుండదు

ఇండియాప్రభుత్వంవారి సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 25: బొంబాయి ఆహార మహాసభకు హాజరుకావలసినదని ఇండియా ప్రభుత్వమువారు ఆహ్వానింపగా ఇండియా కార్యాలయ ఆర్థిక, ఖుందాంతరశాఖ కార్యదర్శి ఏ డిబ్‌డిన్‌గారు నేడు ఢిల్లీ వచ్చిరి. ఆయన ఈ దేశములో దాదాపు ఒకమాసము రోజులుండును. సభ సమాప్తమైన తర్వాత రాష్ట్రములలో పర్యటించును.

ఆహారసభవారు పట్టరుసరివేదికను దృష్టిలోనుంచుకొని ప్రభుత్వమువారి ఆహార ధాన్యసేకరణ విధానమును చర్చించెదరు చేపలు, కోళ్లు మున్నగు పక్షులు, గుడ్లు శాకములు, పాలు, వెన్న, మీగడ మున్నగు ఆహారపదార్థములను గూర్చియు, వంట చెరుకునుగూర్చియు చర్చించెదరు. బడిపిల్లలకు ఆహారమొసంగు విషయముగూడ సభలో చర్చకువచ్చును.

ఆశాజనకమగు ఆహార పరిస్థితులు

ఆపద తొలగినదాయె, తరబోవుమాసములలో అదుర్దా వుండదనియు దేశమునందలి ఆహార పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించినమీదట ఇండియా ప్రభుత్వమువారు అభిప్రాయ పడుచున్నట్లు తెలియుచున్నది. తరుసుప్రాంతములలో సైతము తగినంతగా ఆహార పదార్థములు నిల్వచేయబడినవి. క్రొత్త ఖరీఫ్‌పంట మార్కెటుకురాగానే ఈ నిల్వలు యింకను పెరుగును. రాబోవు టగూడ సంతృప్తికరముగా నుండునని అనుకొనుచున్నారు. (అ. ప్రె)

బొంబాయిలో పాలసరఫరా

కాఫీహోటళ్లకు ఆర్డరు బట్టెపాలు దొరకవు

బొంబాయి, జనవరి 24: జనవరి 15 నేదీనుండి నగరములో దాదాపు 6 వేల హోటళ్లకు కాఫీహోటళ్లకు ఆవు పాలుగాని బర్రెపాలుగాని లభ్యంకావు. వీరికి చెన్నతీసిన పాలుపోసిని సరఫరాచేయ ప్రభుత్వమువారు ఏర్పాట్లు చేయుచున్నారు. ఈ పాడితోనే వారు టీ, కాఫీలను తయారు చేయవలెను. ఎవ్వరికను వీరికి ఆవు పాలుగాని బర్రెపాలుగాని సరఫరా చేయరాదు. ఎవ్వరినుండి వీరు పాలుకొన వీలు లేదు. బొంబాయి ప్రభుత్వమువారు గా విధించిన ఈ ఉత్తరవు నేడు గజెటులో ప్రకటింపబడినది.

ఆరు సంవత్సరములలోపు పిల్లలకు, చూలింతలకు, బాలింతలకు కంట్రోలు ధరప్రకారము పాలు సరఫరా చేయు బొంబాయి ప్రభుత్వ స్కీము నగరములో ఫిబ్రవరి 1 తేదీ నుండి అమలులోనికి వచ్చును. ఇందుకై చాలపాలు కావలసియుండును ప్రభుత్వమువారు దీప్పకు గావించిన ఉత్తరవు మూలకంగా రోజుకు 2,800 మణుగులపాలు మిసలును. గృహిణులకు ఎక్కువపాలు, మంచిపాలు బహుశః తక్కువధరకు లభ్యమగుటకు గూడ ఈ ఉత్తరవు తోడ్పడును. (అ ప్రె)

పట్నం పాడి ఆవులు

బయటకు పంపే స్కీము

చెన్నపురి, జనవరి 26: పట్నంలో పాడి ఆవులను గూర్చి విచారించటానికి నియమించబడిన ప్రత్యేక ఉద్యోగి నివేదిక అందిన మీదట కార్పొరేషనువారికి ప్రభుత్వంవారొక ఉత్తరం వ్రాశారు. పట్నములో ఉండే ఆవులలో 100 కి 28 జార్జిటౌనులోనూ ట్రిప్లికేన్‌లోనూ ఉన్నాయి వీటిని బయటకు పంపి గోకాలలు నడపటానికి స్కీమును సఫలం చెయ్యటానికి ఒక కోటి 75 లక్షలు అవసరమని అంచనా వేశారు. ఏటా 64 వేలు ఖర్చు. పట్నం కోసమే స్కీము పెట్టేట్లయితే కార్పొరేషనువారే ఈ ఖర్చుభారాన్ని చాలా భరించవలసి ఉంటుంది. పాలాకులను బయటకు పంపటానికి సిటీ మున్సిపల్ చట్టానికి సవరణ తేవటం ద్వారాగాని ప్రత్యేకశాసనం తెస్తేగాని బలవంతం చేస్తే ఫలప్రయోజనం లేదని అతను సూచించాడు. బయటనుంచి మంచి పశువులు సంస్థలద్వారా పాలు సరఫరా చేయించాలి. ఆవులను బయటకు పంపటానికి 18 లక్షల 5 వేలు అవుతుంది. అది పాలవాళ్లనుంచి రాబట్టుకోవాలి. 17 లక్షలు వాళ్లనుంచి రాబట్టుకోలేని ఖర్చు అవుతుంది. మొత్తం ఇందుకు 30 లక్షల 60 వేలు. ఇది గాక సాలీనా 16 వేలు ఖర్చు ఉంది. యుద్ధపూర్వధరల ననుసరించి ఈ అంచనాలు వేశారు. కనీసం ఖర్చు 45 లక్షలు, సాలీనా ఖర్చు 23 లక్షలు అనీ అంచనా వేశారు. పాలవాళ్లనుంచి ఇంత పెద్దమొత్తం వసూలు చెయ్యలేవుతుందా అనీ, పైగా ట్రాన్సిపోర్టైనా అభిప్రాయం పోవమనీ ప్రభుత్వంవారు కోరారు.

యుద్ధానంతర పునర్నిర్మాణము

సంపూర్ణమైన జాతీయ ప్రభుత్వము వుండవలెను

సర్ చినాయ్ ప్రకటన

బొంబాయి, జనవరి 25: ఫారకరీల ఖాయందుల అఖిలభారతసంస్థ 25 వ వార్షిక సమావేశములో అధ్యక్షత వహించిన సర్ రహిమతుల్లా చినాయిగారిట్లు చెప్పిరి: భారతదేశములో సంకల్పింపబడుచున్న యుద్ధానంతర పునర్నిర్మాణమునకు ప్రభుత్వకంట్రోలు కొంత అవసరమైయుండును. ప్రభుత్వకంట్రోలు, ప్రభుత్వ స్వామ్యము, దేశమునందలి పరిశ్రమల నిర్వహణము యెంతైనప్పటికి ప్రభుత్వము సంపూర్ణముగా జాతీయమైనదిగా నుండవలెను విషయము సర్వత్ర గ్రహింపబడుచునే యున్నది. జాతీయ ప్రభుత్వము కావయమై మనకుగల భావములకు కొరవడుచుయే ప్రభుత్వమునకును మన పరిశ్రమల విషయమున మితిమీరిన అధికారముల నొసంగ వీలులేదు ప్రస్తుతసమయమున భారతదేశము చాల వెనుకబడియున్నది ఇప్పుడు మనము ఆలోచించవలసిన విషయము- ప్రభుత్వ కంట్రోలు తప్పనిసరియా? అనిగాదు. ప్రభుత్వము ప్రజలదికాదు గనుక ఈ కంట్రోలు కేవలము బ్రిటిషువారిచై యుండునను విషయము. తాత్కాలికసమయములో యిట్టి జాతీయ ప్రభుత్వము యొక్క ఆవశ్యకత మరింత హెచ్చుగానుండును. ఎందువల్లనగా, ఈ తాత్కాలిక సమయములో ప్రజలు యెక్కువగా త్యాగము చేయవలసియుండురు. ఇట్టి త్యాగము చేయవలెనని ప్రజలను కోరగలది ఒక్క జాతీయప్రభుత్వము మాత్రమే.

యుద్ధ సమయ ఆర్థిక వ్యవస్థను శాంతి సమయవ్యవస్థగా మార్చు విషయమై ఒక్కమాట చెప్పదగియున్నది. భారతదేశముకంటె ముందుగా బ్రిటను, అమెరికాలు తమ ప్రజల కవసరమగు వస్తువులను మాత్రమే గాక దేశమునకు ఎగుమతి చేయుటకుగూడ భారీ యెత్తున ఉత్పత్తి ప్రారంభిచునను భయము కలుగుచున్నది. యుద్ధము కంట్రోలు తీవ్రతను ముందుగూడ గ్రహింపవలసినదని బ్రిటిషు ప్రభుత్వమువారు బలవంతము చేయుటవల్ల భారతదేశము వెనుకబడిపోవు అవకాశము కలదు. జపాను యుద్ధమునకు భారతదేశము స్థావరమగుటచే, యుద్ధప్రసారమన్నంతవరకు ఈ కంట్రోలు అవసరమని వారు తమ చర్యను సమర్థించుకొన వచ్చును. ఇందుకు ఫలితగా భారతదేశము తన ప్రజల కవసరమగు సరుకులను గూడ తయారు చేసికొనజాలదు. విదేశీయ ఉత్పత్తికార్లు ఈ దేశమునకు తమ సరుకులను ఎగుమతి చేయనారంభించెదరు. ఇతర దేశములు యుద్ధసమయ వ్యవస్థనుండి శాంతిసమయ వ్యవస్థ కేప్పుడు మారునో భారతదేశముగూడ అప్పుడే మారవలెనను విషయమును తగినంతముందుగా ఇండియా ప్రభుత్వమువారు గ్రహింపనియెడల ఘోరపరిణామము సంభవించుననుట తథ్యము. పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడునట్లు కంట్రోలు విధానములను యిప్పుడే మార్చుటవసరము

భారతదేశమునకు ఆర్థిక స్వాతంత్ర్యమవసరము

లక్నో, జనవరి 25: అంతర్జాతీయ వాణిజ్యము భారతదేశ ఆర్థికాభివృద్ధి ప్లానుకు అనుగుణముగా జరుగునట్లు చూచుకొనుటకుగాను భారతదేశమునకు ఆర్థిక స్వాతంత్ర్యముండవలెనని సం॥॥ ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడగు ప్రొ॥ ఎబి కెరుద్రాగారు నిన్న లక్నో విశ్వవిద్యాలయములో యుద్ధానంతర పారిశ్రామికాభివృద్ధిగూర్చి ఉపన్యసించుచు చెప్పిరి.

యుద్ధానంతర భారతదేశ ఆర్థిక వ్యవస్థను గూర్చి ఆలోచించువారును, ప్లానులు వేయు రుగా ఏకాశక్తులు పూరితులైయున్నారు దేశప్రజలయొక్కయు ముఖ్యంగా రీదలయొక్కయు స్థితిగతులను అభివృద్ధిచేయుటయే అందరి లక్ష్యముగా నుండవలెనని అనిరి. (అ. ప్రె.)

హిందీ-తెలుగు సాహిత్య పరిషత్తు

కొమరోలు, జనవరి 22: కొమరవోలు గాంధి ఆశ్రమంలో నిన్న ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారక మండలి కార్యవర్గ సమావేశము రామచంద్రగారి అధ్యక్షతను జరిగెను. ప్రత్యేకాహ్వానం మీద ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారు సమావేశముకు హాజరైరి. హిందీ తెలుగు సాహిత్య పరిషత్తు సదస్సు పుటకు శ్రీ వేమూరి ఆంజనేయశర్మ యలమంచిలి వెంకటేశ్వరరావు, కాణాసీరామమూర్తి, శ్రీరామచంద్రగార్లతో ఉపసంఘము ఏర్పాటుచేయబడినది. వేసవి కాలములో 10 రోజులు హిందీ నేర్పుటకు తీర్మానించి తత్పూర్వ కృష్ణాజిల్లా హిందీ ప్రచారకుల సమావేశము వేమూరి ఆంజనేయశర్మగారి అధ్యక్షతను జరిగినది.

మంగుళూరు పెంకు ఫ్యాక్టరీ నిర్మాణం

తెనాలిలో ఏర్పాట్లు

తెనాలి, జనవరి 26: లక్షరూపాయిల మూలధనంతో ఈ పట్టణ సమీపంలో ఒక మంగుళూరు పెంకులమాదిరి పెంకులను తయారుచేయడానికి ఒక కర్మాగారాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిన్న ఫాక్టరీభవన శంకుస్థాపన ఆలపాటి వెంకటరామయ్య చౌదరిగారు జపిరి కీ॥ శే॥ లక్కరాజు బసవయ్యగారు

తెనాలి, జనవరి 26: సుప్రసిద్ధ న్యాయవాది ప్రముఖులు శ్రీ లక్కరాజు బసవయ్య బి. ఎ. బి. యల్ గారు విషజ్వర వ్యాధిచే మరణించిరి.

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసికొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు

32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,

26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైన్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

విద్యానికేతనం

ఆంధ్రా, మద్రాస్, బెనారెస్ మెట్రిక్యులేషన్‌లకు మంచి శిక్షణ. 'తీరం మునహాయింపు'- 'ప్రాసమ్యోవరకు శిక్షణ.'

ప్రిన్సిపాల్, విద్యానికేతనం, ద్రావీడేట.గుంటూరు

వధువు కావలెను

భరణీ నక్షత్రం, కాశ్యప గోత్రం, నిమోగి, గవర్నమెంటు లుద్యోగంలో వున్న యువకునకు, గోదావరి - కృష్ణాజిల్లాలోని, మంచి వంశానికి చెందిన వధువు కావాలి కట్నం అక్కర్లేదు. దిగువ కనపరచిన వ్యక్తిని కలుసుకోవడం మంచిది.

పులివెందల రామచంద్రరావు,

61, హైదరుబస్తి, సికింద్రాదాదు.

చాల్ మోగ్రా

హెర్బల్ ఆయింట్‌మెంట్

సకల విధములైన చర్మవ్యాధులకును, రణములు మున్న 2 లేక 3 పూటలు పైనపూసి పట్టుచేసిన పూర్తిగా గుణమిచ్చును.

గిరిధరణ నటతీవనూనె. ఇది చాల అపూర్వ లయ

ర్వేదిక ఔషధము. నవ్వ, గజ్జి, అరపన్నపుండ్లు మొదలగు సకల విధములైన రణములకును 2, 3 పూటలు పైనపూసి చదువుచేసినచో పూర్తిగ గుణమిచ్చును.

గిరి ఆయుర్వేదిక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, 34, కమిసరీ బజారు, మెట్లాదు.

ఇందను ఈ క్రింద తెల్పినవారివద్ద దొరకును:

కె. హెచ్. అబుల్ మజీద్ అండ్ సన్సు, మెట్టా వెంకటాచలంచెట్టి, జనరల్ మర్చంటు, చిత్తూరు.

ఇండియన్ బిరడాలు

అన్నిసైజులలో అమ్మబడును

ధరలు సరసము.

వివరములకు:

గోస్‌రిస్ లిమిటెడ్.

బట్టల బజారురోడు,

మైలాపూరు.

ప్రతి

ప్రసిద్ధి 33 సువాసనగల పుష్పమునా.

లక్షాపాప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 2/- సంవత్సరఫలితం నెలవారీ రు 3/-.

పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

నిలిచిపోయిన బహిష్టు

'కుమారి' బిళ్లలు (Tablets) వాడితే తిరిగి బహిష్టు క్రమమును చేకూర్చును కోరినట్లుగా గర్భముకూడ కాదు. అసహజమైనది. చాల మందివారి తృప్తిజెందినారు. రు 3/-లు. మొందితే సుమారు రు 5/-లు. వి పి 12 అణాలుచేరు.

Mrs. P. DEVEE F.D S. (A. P.)

Tollygunge, : Calcutta.

స్టాకిస్టులు:- హారీ అండ్ సన్స్, 93, హైరోడ్డారోడ్, మదరాసు.



జోస్యం అవసరం లేదు

కొద్దిరోజులలో ధరలు ఎక్కువగునో తక్కువగునో మీ కెవ్వరు జోస్యం చెప్పవలసిన అవసరం లేదు. 1944-వ సంవత్సరపు అనుభవ జ్ఞానాన్ని బట్టి, ధరలు తప్పక తగ్గేమార్గంలోనే ఉన్నవని అందరికీ నమ్మకం కలిగియున్నది. ఎటుచూచినా వెలలు తగ్గుతూ ఉండడం కనబడుతున్నది. ధరల కంట్రోలు ఏర్పాటు వల్లను, అధిక లాభాశాపరులకు పట్టుదలతో శిక్షలు విధించడంవల్లను, ధరలుతగ్గడం జరిగినది. వెలలు తగ్గుతున్నవి గదా అని ఇప్పుడే ఉన్న డబ్బంతా పెట్టి ఏవేవో కొనేసి నష్టపోకండి.

తయారుచేయబడే సామానులు, వస్తువులు, భూమి, ఇళ్లూ, నగలు-సామ్రాజ్యాలు-కొనడంలో డబ్బుపెట్టుబడి పెట్టెయ్యడానికి ఇది సమయం కాదు కొంతకాలానికి వీటివెలలు తగ్గిపోయితీరును. నేడు 100 రూపాయలు పెట్టికొన్నవస్తువు ఖరీదు సంవత్సరంలోపునే 70 రూపాయిలకో ఇంకాతక్కువకో దిగిపోవచ్చును.

కూరగాయలలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి సర్వోత్తమమైన పెట్టుబడి మార్గాలివి:— ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సు బ్యాంకు అకౌంటు, పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు, ప్రభుత్వఋణాలు, చేయిసేవింగ్సు సర్టిఫికేట్లు.

బట్టలు, లోటుసామానులు, ఆహారధాన్యాలు మొదలైనవాటి ధరలు తగ్గిపోతున్నవి. కంట్రోలు ఏర్పాట్లు ఎక్కువవుతున్నవి. కఠినంగా అమలు జరుగుతున్నారు. తప్పకుండా ధరలు ఇంకా తగ్గిపోయి తీరును.

వీలైనంత ఎక్కువగా కూడికపెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడిపెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1115 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras